RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 28 జూలై 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:51

# హైకోర్టు సంచలన నిర్ణయం..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

**ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన**
**చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు**
**లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు**
**63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం**
**బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్**


హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టుకు ... న్యాయవ్యవస్థపై తవం... అత్యు... న్నత గౌరం... వం... ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు ... నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.



## శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

### పోలీసుల భద్రత కూడా ముఖ్యమే
### దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



న్యూ డిల్లి జులై 27 ;శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగం చేయడాన్ని సమర్థించలేమని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వెల్లడించింది. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల వ్యవస్థలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

మిగతా 2 లో

**పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని బలవన్మరణం స్పందించిన చంద్రబాబు దర్యాప్తు కు ఆదేశించారు**

వార్తా 2 లో

**మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్ సందర్శించిన సీ.ఎస్ సంజయ్ జాజు**

వార్తా 2 లో

**పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత.. యశోదా ఆసుపత్రికి వెల్లిన కేసీఆర్!**

వార్తా 3 లో

## లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లు- విపక్షాల నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంట్



న్యూ డిల్లి జులై 27 :ప్రశ్నపత్రాల లీకేజీలు, పబ్లిక్‌పరీక్షల్లో అక్రమాలను కట్టడి చేయడానికి ఉద్దేశించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే జులై 20న విద్యార్థులపై జరిగిన పోలీసుల బలప్రయోగాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అటు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొడంతో ఉభయసభలకు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.పార్లమెంట్?లో 'సంసద్ ఛలో' కార్యక్రమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. పక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారంటూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. విపక్షాల నిరసనల మధ్య మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు రాజ్యసభ వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన తర్వాత విద్యార్థులపై లాఠీఛార్జితో పాటు పలు అంశాలపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. ఈ క్రమంలో రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది.

## ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో తెలంగాణ సంస్థాగత వ్యవహారాల సమావేశం..





ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ కేసీ వేణుగోపాల్ తో జరిగిన సమావేశం. పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు.2 గంటలపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ సంస్థాగత కార్యక్రమాలు, sir పనితీరు పై సమీక్ష..
బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగిన సంస్థాగత కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన కేసీ వేణుగోపాల్..
సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాలు పనితీరును మెచ్చుకున్న కేసీ వేణుగోపాల్..
Sir పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మరింత చిన్న నిర్లక్ష్యం కూడా ఉండకూడదని సూచించిన కేసీ వేణుగోపాల్..ఎల్లుండి ఉదయం 10 గంటలకు ఢిల్లీ ఇందిరా భవన్ లో ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి అధ్యక్షతన సమావేశం కానున్న టీపీసీసీ కో ఆర్డినేషన్ కమిటీ తో సమావేశం ..పార్టీ సంస్థాగత కార్యక్రమాలు, ఒఆతీ పై చర్చ.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహార అల్పాహారం




వార్తా 4 లో


ప్రజాబలం

28 జూలై 2026 మంగళవారం

## రాజకీయంగా ప్రభావం చూపే స్థాయికి సీజేపీ

భారత రాజకీయ చరిత్రలో ఎన్నో చిత్ర విచిత్రమైన ఉద్యమాలు వచ్చాయి గానీ, కాక్రోచ్ జనతా పార్టీ సృష్టించిన రాజకీయ సంచలనం బహుశా మునుపెన్నడూ లేదనడంలో సందేహం లేదు. ధర్మేంద్రప్రధాన్‌ను రాజీనామా చేయించడంలో కీలక పాత్ర పోషించారు. చివరికి కేంద్ర ప్రభుత్వాన్ని మోకాళ్లపైకి తెచ్చింది. మోదీ ప్రభుత్వం ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియా మీమ్‌గా పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి తలొగ్గి కేంద్రం ఒక కేబినెట్ మంత్రిని పదవి నుంచి తప్పించడం అంటే, సీజేపీ డిమాండ్లకు మాత్రమే కాదు.. దాని రాజకీయ ఉనికికి కూడా కేంద్రం స్వయంగా చట్టబద్ధత కల్పించినట్లయింది.కేవలం విద్యార్థి పోరాటాలు, మీమ్‌లు, సోషల్ మీడియా క్యాంపెయిన్లకే పరిమితమైన సీజేపీ, ఇప్పుడు అధికారికంగా రాజకీయ పార్టీ గా అవతరిస్తే భారత రాజకీయాలు ఏ విధంగా మారతాయనేది ప్రస్తుతం ఢిల్లీ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికరమైన టాపిక్. గతంలో అన్నా హజారే ఇండియా అగైన్స్ట్ కరప్షన్ ఉద్యమం నుంచి ఉద్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాగైతే ఒక రాత్రిలో సాంప్రదాయ రాజకీయాలను కుదిపేసిందో, ఇప్పుడు సీజేపీ కూడా సరిగ్గా అదే తరహా యాంటీ-ఎస్టాబ్లిష్‌మెంట్ ఎనర్జీతో ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ ఆశలు లేవని చెబుతున్నారు కానీ.. రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పడం కష్టం. యువత, ముఖ్యంగా జెన్-జీ , మిలీనియల్స్ అండగా ఉన్న ఈ పార్టీ పొలిటికల్ ఎంట్రీ.. ఇప్పటికే తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ప్రతిపక్షాలకు సింహస్వప్నంగా మారనుంది.వాస్తవానికి, సీజేపీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే భయపడాల్సింది అధికార బీజేపీ కంటే కూడా కాంగ్రెస్ , ఆమ్ ఆద్మీ పార్టీలే. ఎందుకంటే, కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, యువత సమస్యలైన నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, విద్యావ్యవస్థలోని లోపాలపై పోరాడే విపక్ష స్పేస్ ని ఇన్నాళ్లూ కాంగ్రెస్, ఆప్‌లు ఆక్రమించే ప్రయత్నం చేశాయి. అయితే, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ కానీ, వరుస వివాదాల్లో చిక్కుకున్న ఆప్ కానీ సాధించలేని భారీ రాజకీయ విజయాన్ని సీజేపీ సాధించి చూపించింది. దీనివల్ల ప్రతిపక్షాల వైపు ఉండాల్సిన యువతరం డిజిటల్ అటెన్షన్, అర్బన్ ఓటు బ్యాంకు మొత్తం సీజేపీ వైపే మొగ్గు చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ విషయానికొస్తే, నగరాల్లోని విద్యాధికులు, యువత ఓట్లను రాబట్టడానికి ఆ పార్టీ ఎంతో కాలంగా పడుతున్న కష్టాలు సీజేపీ ఎంట్రీతో బూడిదలో పోసిన పన్నీరు కానున్నాయి. విద్యార్థుల కోసం తాము క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేకపోయామనే భావన ఓటర్లలో బలపడటం కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ. మరోవైపు, తమను తాము విద్యార్థుల, మధ్యతరగతి ప్రతినిధులుగా ప్రొజెక్ట్ చేసుకునే ఆమ్ ఆద్మీ పార్టీ ఉనికికే సీజేపీ పెను సవాలుగా పరిణమించనుంది. ఆప్ పాతబడిపోయిన ఫార్ములా స్థానంలో, సరికొత్త డిజిటల్ టెక్నాలజీ, సోషల్ మీడియా స్ట్రాటజీలతో దూసుకొస్తున్న సీజేపీ, ఢిల్లీ , ఇతర మెట్రో నగరాల్లో ఆప్ ఓట్ బ్యాంక్‌ను ఎసరు పెట్టడం ఖాయం.ఈ సరికొత్త పరిణామం ప్రధాని నరేంద్ర మోదీ మాస్టర్ స్ట్రోక్‌లో భాగమనే విశ్లేషణలు కూడా లేకపోలేదు. .అభిజిత్ దీప్కే ప్రారంభించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జూన్ 6న తన తొలి నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల్లో అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై నిరసనకారులు ఆందోళన లేవనెత్తారు. ఆ ఆందోళన ఒక పెద్ద ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు.తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో, జూన్ 20న కాక్రోచ్ జనతా పార్టీ సభ్యులు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరసనను ప్రారంభించారు.పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురావడం తదితర డిమాండ్లను కేంద్రం ముందుంచారు.అయితే, 'పార్లమెంట్ మార్చ్'కు సీజేపీ ఎలాంటి అనుమతి కోరలేదని, పోలీసులు అనుమతి ఇవ్వలేదని జులై 19న ఢిల్లీ పోలీసులు ప్రకటించారు.జులై 20న, వేలాది మంది నిరసనకారులు జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లడానికి ప్రయత్నించారు.ఆ సమయంలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బారికేడ్లు, లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఆ ఘటనలో కొందరు యువకులు, పోలీసులు గాయపడ్డారు. దీంతో, పోలీసుల తీరుపై పలు ప్రశ్నలు తలెత్తాయికొన్ని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేశాయి.ఆ తర్వాత జులై 21 నుంచి 23 మధ్య, జంతర్ మంతర్ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు, పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు.పోలీసుల చర్యలపై ఢిల్లీ హైకోర్టు వివరణ కోరింది. ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిరసన స్థలానికి సమీపంలోని ఒక తటస్థ ప్రదేశంలో సీజేపీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు.జులై 24న, సోనమ్ వాంగ్‌చుక్ ప్రభుత్వ హామీల నేపథ్యంలో జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో తన నిరాహార దీక్షను విరమించారు.అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీజేపీ ప్రకటించింది.డిమాండ్లపై సమాధానం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒకరోజు వరకు సమయం కోరిందని జులై 24న జరిగిన చర్చల ముగింపులో సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు.జవాబుదారీతనం, పరీక్షా విధానంలో సంస్కరణల డిమాండ్లను స్పష్టంగా చెబుతూనే, ఈ పరిణామాన్ని సీజేపీ ఒక భారీ విజయంగా అభివర్ణించింది"ఇది ప్రజాస్వామ్య విజయం, ఇది శాంతి, ఓర్పు, పట్టుదలకు లభించిన విజయం" అని సోనమ్ వాంగ్‌చుక్ వ్యాఖ్యానించారు."ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు, కానీ నీట్ పరీక్ష అక్రమాల కారణంగా ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి అనే రెండు డిమాండ్లు ఇంకా మిగిలే ఉన్నాయి" అని అభిజిత్ దీప్కే తెలిపారు.విద్యాశాఖ మంత్రి రాజీనామాను ఆమోదించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మేము ప్రజాస్వామ్యబద్ధంగా స్పందించాం అనే ఇమేజ్‌ను తెచ్చుకోవడమే కాకుండా, విపక్ష ఓట్లను చీల్చే మరొక కొత్త శక్తిని పరోక్షంగా ప్రోత్సహించినట్లయింది. ప్రతిపక్షాల ఐక్యత నీరుగారిపోతున్న తరుణంలో, ఒక స్వతంత్ర యువజన పార్టీ రూపంలో మూడో శక్తి రావడం వల్ల విపక్ష ఓటు బ్యాంకు ఘోరంగా చీలిపోయి, చివరికి అది అధికార పార్టీకే రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందనే భావన ఉంది. కాక్రోచ్ జనతా పార్టీ రాజకీయ పార్టీగా మారుతుందో లేదే ఎవరికీ తెలియదు. కానీ సాంప్రదాయ రాజకీయ సమీకరణాలు, పాతకాలపు ప్రచార శైలి చెల్లవని, ప్రజల్లోంచి వచ్చిన ఆవేశం సరికొత్త రాజకీయ శక్తులకు జన్మనిస్తుందని ఇది నిరూపించింది.

## పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని బలవన్మరణం స్పందించిన చంద్రబాబు దర్యాప్తు కు ఆదేశించారు



రంపచోడవరం జులై 27 ;పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని ఇర్లపల్లిలో ముద్రం శివాని అనే పదో తరగతి విద్యార్థి ఆదివారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలు రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. తండ్రి మురళీకృష్ణ, తల్లి సౌభాగ్యవతి కోరుకొండలో హోటల్‌లో పని చేస్తున్నారు. ఇర్లపల్లిలోని అమ్మమ్మ ఇంటి వద్ద బాలిక ఉంటుంది. ఇటీవల రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో శివాని మాట్లాడింది. ఆమెను సీఎం కూడా అభినందించారు.

అయితే చనిపోయే ముందు శివాని సూసైడ్ లెటర్ రాసింది. ఇంత బాధ తాను ఒక్కదాన్నే మోయలేకపోతున్నానని పేర్కొంది. కుటుంబమంతా కలిసి ఉండాలని తెలిపింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్?మార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్, జేసీ ప్రశాంత్‌కుమార్, ఆర్డీవో స్వాతి విద్యార్థిని మృతికి కారణాలపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే శిరీషాదేవి అక్కడికి చేరుకొని శివాని మృతదేహానికి నివాళులర్పించి బాలిక కుటుంబసభ్యులను పరామర్శించారు.కాగా శివుని మృతి పై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్పందించారు.శివాని మృతిపై స్పందించిన చంద్రబాబు దర్యాప్తు కు ఆదేశించారు.

## శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

మొదటి పేజీ తరువాయి

'శాంతియుత నిరసన హక్కు రాజ్యాంగంలో పొందుపరచబడింది. అది సంపూర్ణంగా హామీ ఇవ్వబడిన హక్కు. దాన్ని ఎవరూ నిరాకరించలేరు. కేవలం ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసుల అతిగా బలప్రయోగాన్ని సమర్థించలేం. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకుంటే అందుకు ఒక నిర్దిష్ట ప్రోటోకాల్ ఉండాలి. అలాంటి నిరసనలకు తగిన స్థలాన్ని కూడా కల్పించాలి. అందులో ఎలాంటిఅభ్యంతరంలేదు.అయితే సంఘ విద్రోహ శక్తులు చొరబడితే వారిపై చట్టపం ˇమైన చర్యలు తీసుకోవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వర్తించే అంశం. ఒకే విధమైన ప్రోటోకాల్ అవసరం ఉంది. ఎవరి బాధ్యతలు ఏమిటి? ఎలాంటి తప్పనిసరి మార్గదర్శకాలు ఉండాలి? అనే విషయాలను పరిశీలిస్తాం. ఈ ప్రక్రియలో స్వీయ క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమైనది" అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

పోలీసుల భద్రత కూడా ముఖ్యమే

విచారణ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, కాలిన్ గోన్సాల్వెస్, వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. మరోవైపు విచారణ సందర్భంగా నిరసనల్లో కొందరు పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని ఒక న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జోయ్‌మాల్య బాగ్చి, "వారు ఎవరైనా సరే, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదే. పోలీసు సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమైనది. వారికి తగిన భద్రత ఎందుకు కల్పించలేదో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరే అంశాన్ని కూడా పరిశీలిస్తాం" అని అన్నారు. పోలీసుల కుటుంబ సభ్యులు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ఇతర పిటిషన్లతో కలిసి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

## మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్ సందర్శించిన సీ.ఎస్ సంజయ్ జాజు





హైదరాబాద్, జులై 27: మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిదునాక్మికంగా సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం మహేశ్వరం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు.

విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందుకు సాగాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సాంకేతిక వనరులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

పాఠశాల సమయాల్లో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) బస్సు సేవలను పాఠశాల వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సందర్శన ముగింపులో పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన ప్రధాన కార్యదర్శి, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శశాంక్, కృష్ణ ఆదిత్య జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ మంత్రి రోజాకు నోటీసులు

తిరుపతి ఈస్ట్ పోలీసులు వైసీపీ మహిళా నేత, మాజీ మంత్రి ఆర్కే రోజాకు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 30న విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించిందని రోజా ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారని, బెదిరింపులకు భయపడేది లేదని ఆమె స్పష్టం చేశారు.

# ఖమ్మంజిల్లా ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఇనుపనూరి సుహాసిని సురేష్.

## శుభాకాంక్షలు తెలియజేసిన కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 27 ప్రజాబలం:** మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సుహాసిని సురేష్ లకు దక్కిన అరుదైన గౌరవం. వివరాల్లోకెళ్తే ఖమ్మం జిల్లా ఉపసర్పంచుల కమిటీ ఎన్నికలలో భాగంగా ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుర్నవల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సుహాసిని సురేష్ ను ఖమ్మం జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుహాసిని సురేష్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చిన జిల్లా కమిటీ సభ్యులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో నా వంతుగా జిల్లా ఉప సర్పంచ్ల సంఘానికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ, ఉప సర్పంచ్ల సమస్యలపై పోరాడతానని తెలియజేశారు. ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బోట్ల కార్తీక్ నియమక పత్రాన్ని అందించడం జరిగినది. ఇంతటి గొప్ప పదవిని అధిరోహించిన ఉప సర్పంచ్ ఇనపనూరి సుహాసిని సురేష్ లను గ్రామ సర్పంచ్, కుర్నవల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.



# ఆరడుగుల జాగకోసం గ్రామస్థుల ఆక్రందన...

**రేజింతల్ గ్రామంలో శ్మశాన వాటిక స్థలం కేటాయించాలి**

**గ్రామస్థులు మృతిచెందితే ఎక్కడ పెట్టాలో తెలియక నిత్యం నరకయాతన**

**కలెక్టర్ పరిష్కారం చూపాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి ధర్నా...**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో దళితులు, మైనార్టీలు, బీసీ, పేదల స్మశాన వాటిక సమస్య వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద స్మశాన వాటికకు స్థలం కేటాయింపు చేయాలని ధర్నా చేసి కలెక్టర్ కు వినతి పత్రం జరిగింది.ధర్నా కు ముందు కేకే భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన చేయటం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేజింతల్ గ్రామంలో శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం సర్వే నెంబరు 149లో ఉన్న 4.09 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక స్థలం వెంటనే కేటాయించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్న కనీసం బొంద పెట్టుకోవడానికి జాగలేక ప్రజలు అనేక రకాల అవస్థలుపడుతున్నారని అన్నారు.ప్రభుత్వం మారిన ప్రజలు బ్రతుకులు మారటం లేదని అన్నారు. పేదలను పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.



దళితులు బలహీన వర్గాలకు స్మశాన వాటికకు నిధులు కేటాయించాలని జీవోలు మార్గదర్శకాలు ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు ఇప్పటికైనా కలెక్టర్,ప్రజాప్రతినిదులు దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రేజింతల్ గ్రామం సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ వెన్నంటి ఉంటదని ఉన్నారు గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రజా పోరాటానికి ఎంత పెద్ద వారైనా, ప్రభుత్వం అయినా తలవంచాల్సిందేనని అన్నారు. రేజింతల్ గ్రామంలో స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్థలం కేటాయింపు చేయకపోతే ప్రజలే తిరుగుబాటు చేసి ఆక్రమిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యస్.రమేష్ గౌడ్ పి.అశోక్, గ్రామ ప్రజలు వీరస్వామి, గోపాల్,భాస్కర్, సంయోజన్, మోహన్, రమేష్,బుచ్చయ్య, మానేయ,ఆనందం, శివయ్య,చంద్రయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు సిద్ధప్ప గుడ్ బై

బెంగళూరు, జూలై 27, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. నేటి రాజకీయం తీవ్రంగా కలుషితమైందని, అవినీతిమయంగా మారిన ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నిజాయితీతో కూడిన రాజకీయానికి స్థానం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండ్య జిల్లా కేఆర్ పేట్‌లో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు.వయస్సు పైబడటం, ఆరోగ్యం క్షీణించడం కూడా తన నిర్ణయానికి ప్రధాన కారణాలని సిద్ధరామయ్య వివరించారు. ప్రస్తుతం తనకు 79 ఏళ్లు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వ పదవీ కాలం ముగిసేసరికి తనకు 81-82 ఏళ్లు వస్తాయని పేర్కొన్నారు. గతంలో ఉన్నంత శారీరక సామర్థ్యం, ఉత్సాహంతో పని చేయడం ఇకపై సాధ్యం కాదని ఆయన తెలిపారు. వరుణ నియోజకవర్గ ప్రజలు మళ్లీ పోటీ చేయాలని తనపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఇకపై ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.గత కాలపు రాజకీయాలను గుర్తుచేసుకుంటూ.. ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలే డబ్బులు ఇచ్చి గెలిపించేవారని, కానీ నేడు గెలవాలంటే ప్రజలకే డబ్బులు పంచాల్సిన పరిస్థితులు దాపురించాయని సిద్ధరామయ్య ఆవేదన చెందారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ప్రారంభమైన తన 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములను చూశానని, అయితే ఎన్నడూ తన సిద్ధాంతాలకు, అంతరాత్మకు విరుద్ధంగా ప్రవర్తించలేదనే సంతృప్తి తనకు ఉందని వ్యాఖ్యానించారు.2028 నాటికి తన రాజకీయ జీవితం అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. ఎన్నికల బరి నుంచి తప్పుకున్నప్పటికీ, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతుకను వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనను తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, వారి రుణం తీర్చుకోవడానికి తన శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పూర్తి కాలం సీఎంగా కొనసాగాలనుకున్న ఆయనకు హైకమాండ్ షాకిచ్చింది. డీకే శివకుమార్ ను పదవిలో కూర్చోబెట్టారు

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత.. యశోదా ఆసుపత్రికి వెల్లిన కేసీఆర్!

**యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి**

**అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు**

**మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు**



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు.

అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

# షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్



హైదరాబాద్, జూలై 27, షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది.ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారం పోయిన తర్వాత కూడా పాత కక్షలను మనసులో పెట్టుకుని, సొంత చెల్లెలు పట్ల ఇంతటి కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తోడబుట్టిన చెల్లెలు ఆసుపత్రిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఒక అన్నగా ఉండాల్సిన కనీస నైతిక బాధ్యతను, మానవత్వాన్ని కూడా జగన్ విస్మరించడం ఆయన వ్యక్తిగత రాజకీయ శైలిపై తీవ్రమైన మచ్చగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసం బంధాలను కూడా పూర్తిగా తెంచుకునే స్థాయికి దిగజారారనే అపవాదును ఈ ఘటన ద్వారా జగన్ మూటగట్టుకుంటున్నారని, ఇది భవిష్యత్తులో ఆయన రాజకీయ జీవితానికి మరింత నష్టం చేకూరుస్తుందని విమర్శకులు మండిపడుతున్నారు.

# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

విజయవాడ,, జూలై 27, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది.

ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా ఆందోళన కలిగించే విషయమే.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహార అల్పాహారం

మధిర, జూలై 27వ తేదీ, సోమవారం:ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహార బ్రేక్ఫాస్ట్లు అందించడానికి ఖమ్మం జిల్లా మధిరలో హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) నిర్మించిన అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్నుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఈరోజు ప్రారంభించారు. పిల్లల పోషకాహారం మరియు అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల బ్రేక్ఫాస్ట్ కార్యక్రమం (School Breakfast Programme) అమలులో HKMCF ప్రధాన భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం జిల్లాలోని మధిర, బోనకల్, చింతకాని, ఎర్నూరు, కల్లూరు, కొణిజర్ల, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లడ, తిరుమలాయపాలెం, వేంసూర్, వైరా, యర్రుపాలెం అనే 16 మండలాల్లో ఉన్న 879 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 44,107 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆధునిక సెంట్రలైజ్డ్ వంటశాల నుండి పౌష్టికాహార బ్రేక్ఫాస్ట్లు పరిశుభ్రంగా తయారై, సమయానికి పంపిణీ చేయబడతాయి.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు, వీరులతో పాటు, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) అధ్యక్షుడు మరియు అక్షయ పాత్ర ఫౌండేషన్ (తెలంగాణ ు ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు పూజ్య సత్య గౌర చంద్ర దాస స్వామీజీ దివ్య సమక్షంలో, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రత్యేక అతిథులు, దాతలు, ప్రభుత్వ అధికారులు, HKMCF ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

ఆధునిక సాంకేతికత, ముందస్తు ఆహార తయారీ విధానాలతో కూడిన ఈ అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్, ప్రతి పాఠశాల పనిదినాన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాజా, వేడివేడి మరియు పోషకాహార బ్రేక్ఫాస్ట్లు సిద్ధం చేసి అందిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) చొరవ కింద సంయుక్తంగా చేపట్టిన భాగస్వామ్య ఫలితం. తెలంగాణ ప్రభుత్వం మధిరలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో 8,000 చదరపు అడుగుల షెడ్ను కేటాయించగా, SCCL వంటశాల నిర్మాణానికి నిధులు సమకూర్చింది, HKMCF ఈ ఆధునిక సదుపాయాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాల బ్రేక్ఫాస్ట్ కార్యక్రమం కింద దీనిని నిర్వహించనుంది.

HKMCF మరియు CSR భాగస్వాములతో కలిసి ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహార బ్రేక్ఫాస్ట్లు నిరంతరం అందించాలనే ప్రభుత్వ నిబద్ధతను ఈ ప్రారంభోత్సవం పునరుద్ఘాటించింది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఉప ముఖ్యమంత్రి మరియు ప్రముఖులు విచ్చేసిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ పవిత్ర సేవలో వంటశాల విజయవంతంగా పనిచేయాలని భగవంతుని ఆశీస్సులు కాంక్షిస్తూ శ్రీ నరసింహ హోమం మరియు పూర్ణాహుతితో కార్యక్రమం ప్రారంభమైంది.





అనంతరం, ఉప ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ను అధికారికంగా ప్రజారోగ్య సేవకు అంకితం చేశారు. ఆ తర్వాత ఆఫీస్ బ్లాక్, క్వాలిటీ టెస్టింగ్ లాబొరేటరీని కూడా వారు ప్రారంభించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, కఠినమైన భద్రతా ప్రమాణాలపై HKMCF కి ఉన్న నిబద్ధతను ఇది తెలియజేస్తుంది.

విచ్చేసిన ప్రముఖులు ఆధునిక వంటశాల సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక ఆధారిత ఆహార ఉత్పత్తి విధానాల గురించి వారికి వివరించారు. ఆటోమేటిక్ కూరగాయల ప్రక్షాళన మరియు కట్టింగ్ సిస్టమ్స్, ఆటోమేటెడ్ కర్రీ తయారీ యంత్రాలు, అధిక సామర్థ్యం గల స్టీమర్లు, సాంబార్ కౌల్డ్రాన్లు, పూర్తి ఆటోమేటిక్ దోశ మరియు పూరీ తయారీ యంత్రాలు, ప్రత్యేక పాల ప్రాసెసింగ్ యూనిట్తో సహా ఆధునిక పరికరాల పనితీరును వారు పరిశీలించారు. పెద్ద ఎత్తున బ్రేక్ఫాస్ట్ తయారీకి వీలుగా రూపొందించబడిన ఈ ఆధునిక వ్యవస్థలు తాజా, పోషకమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సమయానికి అందించడానికి తోడ్పడతాయి. పాఠశాలలకు బ్రేక్ఫాస్ట్లు పంపిణీ చేయడానికి కొత్తగా సిద్ధం చేసిన ప్రత్యేక వాహనాలను కూడా ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి , ఇతర ప్రముఖులు పాఠశాల విద్యార్థులకు స్వయంగా వేడివేడి బ్రేక్ఫాస్ట్లు వడ్డించి, పిల్లల పోషకాహారం, విద్య పట్ల తమకున్న నిబద్ధతను చాటుకున్నారు.

| రోజు | బ్రేక్ఫాస్ట్ మెనూ |
|---|---|
| సోమవారం | ఇడ్లీ, సాంబార్ |
| మంగళవారం | పూరీ, ఆలూ కూర్మా |
| బుధవారం | దోశ, చట్నీ |
| గురువారం | ఉప్మా, చట్నీ |
| శుక్రవారం | మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ |
| శనివారం | బోండా, చట్నీ |



పాఠశాల బ్రేక్ఫాస్ట్ కార్యక్రమం (School Breakfast Programme)

ప్రభుత్వ పాఠశాల పిల్లలకు, ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలకు వేడి, రుచికరమైన, పోషకమైన బ్రేక్ఫాస్ట్లు అందించడానికి అంకితమైంది. రోజును పౌష్టికాహారంతో ప్రారంభించడం వల్ల పిల్లలలో మెరుగైన ఆరోగ్యం, శారీరక మరియు మానసిక వికాసం సాధ్యమవుతుంది. ఇది వారి అభ్యాసానికి, సమగ్ర సంక్షేమానికి బలమైన పునాదిని వేస్తుంది.

అత్యాధునిక సాంకేతికత మరియు మౌలిక సదుపాయాలు:

ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ అత్యంత ఆధునిక సాంకేతికత మరియు ఆటోమేటెడ్ సిస్టమ్లతో రూపుదిద్దుకుంది. ఆహారం కలుషితం కాకుండా పెద్ద ఎత్తున పరిశుభ్రమైన బ్రేక్ఫాస్ట్లు తయారు చేయడానికి ఇది సహాయపడుతుంది. ఈ వంటశాలలో కేవలం 60 నిమిషాల్లో 5400 ఇడ్లీలను తయారుచేయగల అధిక సామర్థ్యం ఉన్న ఆటోమేటెడ్ స్టీమర్లు, 60 నిమిషాల్లో 2000 దోశలను తయారుచేయగల ప్రత్యేక ఆటోమేటిక్ దోశ మిషన్, గంటకు 3600 పూరీలు తయారు చేయగల పూర్తి ఆటోమేటిక్ పూరీ మిషన్ ఉన్నాయి.

అలాగే, రెండు గంటల్లో 5,000 మంది విద్యార్థులకు సరిపడా సాంబార్ మరియు కూరలను తయారు చేయగల ఆటోమేటెడ్ సాంబార్ కౌల్డ్రాన్లు మరియు కర్రీ తయారీ పరికరాలు, కేవలం 15 నిమిషాల్లో 1,000 మంది విద్యార్థులకు సరిపడా అన్నం వండగల బియ్యం తయారీ యంత్రాలు ఇక్కడ ఉన్నాయి.

పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిరతకు ప్రాధాన్యమిస్తూ, ఆహార తయారీ సమయంలో వచ్చే తడి చెత్త నుండి జీవవాయువు (బయో గ్యాస్) ను ఈ వంటశాల ఉత్పత్తి చేస్తుంది. సురక్షితమైన నీటి వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ, పర్యావరణ బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ కోసం రివర్స్ ఓస్మోసిస్ (RO) వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్ మరియు ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ETP) లను ఏర్పాటు చేశారు.

ప్రతి విద్యార్థికి వేడి, పరిశుభ్రమైన బ్రేక్ఫాస్ట్ే కాకుండా పోషకమైన, రుచికరమైన భోజనం అందేలా చూడటానికి, HKMCF ప్రతి పాఠశాల పనిదినానికి వేర్వేరు వంటకాలతో వైవిధ్యభరితమైన మెనూను సిద్ధం చేసింది.

ముఖ్య అతిథి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ:

మన స్కూల్ పిల్లలకు పోషకాహార బ్రేక్ఫాస్ట్ అందించడం అనేది ఒక ఉచిత స్కీమ్ మాత్రమే కాదు---ఇది తెలంగాణ భవిష్యత్తులో, అలాగే మన అత్యంత గొప్ప సంపద అయిన మన ప్రజల అభివృద్ధిలో పెట్టే ఒక ముఖ్యమైన పెట్టుబడి. ప్రతి పిల్లాడు కడుపు నిండా తిని, అందరితో సమానంగా నేర్చుకోవడానికి సిద్ధమైనప్పుడే నిజమైన సోషల్ ఈక్వాలిటీ మొదలవుతుంది.

ఈరోజు మధిరలో హరే కృష్ణ మూవ్మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభోత్సవం మరియు బ్రేక్ఫాస్ట్ ప్రోగ్రామ్ లాంచ్ సందర్భంగా, నా జీవితంలో అత్యంత మర్చిపోలేని అనుభూతుల్లో ఒకదాన్ని నేను పొందాను. ఈ అద్భుతమైన పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేయడం, వారి కళ్ళలో కనిపించిన స్వచ్ఛమైన ఆనందం మరియు కాంతి చూడటం నాకు మాటల్లో చెప్పలేని తృప్తిని ఇచ్చింది.

HKMCF యొక్క మెకనైజ్డ్ కిచెన్ను ప్రత్యక్షంగా చూడటం ద్వారా ప్రతీ అనుమానం పటాపంచలైంది. ఇక్కడి స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ టెక్నాలజీ, అత్యున్నతమైన పరిశుభ్రత ప్రమాణాలు, అంతరాయం లేని ప్రాసెస్ ఫ్లో, మరియు లార్జ్-స్కేల్ కుకింగ్ క్యాపబిలిటీస్ నిజంగా ప్రశంసనీయం. హరే కృష్ణ మూవ్మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌కు నా పూర్తి ప్రోత్సాహం మరియు సపోర్ట్ ఎల్లప్పుడూ ఉంటాయి. తెలంగాణలో ఏ పిల్లాడు కూడా ఖాళీ కడుపుతో స్కూల్‌కు వెళ్లకుండా చూడటానికి, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి మోడర్న్ కిచెన్ల విస్తరణను మనం వేగవంతం చేయాలి.

> **ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహార బ్రేక్ఫాస్ట్ అందించడానికి మధిరలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం**
>
> **ఖమ్మం జిల్లాలోని 16 మండలాల్లో గల 879 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 44,107 మంది విద్యార్థులకు ఈ అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా పౌష్టికాహార బ్రేక్ఫాస్ట్ అందించబడుతుంది**

ఎఖవీజఖీ అధ్యక్షుడు గారి సందేశం:

హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) అధ్యక్షుడు, అక్షయ పాత్ర ఫౌండేషన్ (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు పూజ్య సత్య గౌర చంద్ర దాస (M.Tech., IIT Madras) మాట్లాడుతూ:

"హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో భోజనామృతం (ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల సహాయకులకు భోజనం), ఇందిరమ్మ క్యాంటీన్లు (?5 భోజన కార్యక్రమం), సద్దిమూట (మార్కెట్ యార్డుల్లో రైతులు, హమాలీలకు భోజనం), స్వాస్థ్య ఆహార మరియు పాఠశాల బ్రేక్ఫాస్ట్ కార్యక్రమం వంటి పలు పోషకాహార కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు సేవ చేసే భాగ్యం పొందింది.

ప్రభుత్వ పాఠశాల పిల్లల సంక్షేమం కోసం అమోఘమైన నాయకత్వం వహిస్తూ, నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

మధిరలో ఈ అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ను ఏర్పాటు చేయడంలో అపారమైన కరుణ, నిరంతర ప్రోత్సాహం మరియు వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించిన గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మా లోతైన అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నాము. వారి స్థిరమైన మద్దతు ఈ బృహత్ కార్యాన్ని నిజం చేసి, ప్రతిరోజూ వేలాది మంది పిల్లల జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొస్తోంది.

ఈ వంటశాల నిర్మాణానికి తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కింద ఉదారంగా నిధులు అందించి, సమాజ సంక్షేమం మరియు అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను చాటుకున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

ఈ శుభసందర్భంలో మా వెంట నిలిచిన ప్రజాప్రతినిధులు, పోషకులు, ప్రభుత్వ అధికారులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు.

'తెలంగాణ రైజింగ్' దార్శనికతకు అనుగుణంగా, ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఆరోగ్యకరమైన, పోషణ పొందిన మరియు విద్యావంతులైన భావి తరాల నిర్మాణానికి మా వంతు నమ్రతతో కూడిన నిరంతర సేవను అందిస్తామని ఆశిస్తున్నాము."

హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) గురించి:

హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (HKMCF) అనేది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల్లో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నమోదిత పబ్లిక్ ట్రస్ట్. గత 12 సంవత్సరాలలో, ప్రభుత్వ సంస్థలు మరియు దాతల భాగస్వామ్యంతో ఉచిత మరియు రాయితీ భోజన కార్యక్రమాల ద్వారా ఫౌండేషన్ 25 కోట్లకు పైగా భోజనాలను అందించింది. ఈ సేవలు ఆధునిక, సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నెట్వర్క్ ద్వారా అందించబడుతున్నాయి. తెలంగాణలో, ఇందిరమ్మ క్యాంటీన్లు, తెలంగాణ బ్రేక్ఫాస్ట్ పథకం, భోజనామృతం మరియు సద్దిమూట కార్యక్రమాల అమలు భాగస్వామిగా HKMCF తెలంగాణ ప్రభుత్వంతో కలసి పనిచేస్తోంది.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) గురించి:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) అనేది తెలంగాణ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వ ఉమ్మడి యాజమాన్యంలో (51:49 ఈక్విటీ నిష్పత్తిలో) ఉన్న ప్రభుత్వ బొగ్గు గని సంస్థ. SCCL తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమం ద్వారా దేశ సామాజిక మరియు ఆర్థిక వృద్ధికి కృషి చేస్తోంది. ప్రాథమిక సేవలు (తాగునీటి సరఫరా, పారిశుధ్యం మొదలైనవి), ఆరోగ్యం, విద్య, జీవనోపాధి మరియు స్థానిక ఆర్థిక అభివృద్ధి వంటి సమాజానికి సుదీర్ఘకాల ప్రయోజనాలను చేకూర్చే అంశాలకు CSR విధానంలో ప్రాధాన్యత ఇవ్వబడింది.

# విజయ్ బాటలో ధనుష్...

చెన్నై, జూలై 27, తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. ఓఊఖీ, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి.తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్‌ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది.అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడుతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్‌లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు.

పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.?ఇప్పుడు ధనుష్ కూడా తన అభిమాన సంఘాలను గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు దగ్గర చేయడం చూస్తుంటే.. ఆయన కూడా సైలెంట్‌గా భవిష్యత్ రాజకీయాలకు పునాదులు వేసుకుంటున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది.సినిమాల్లో వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంటూనే, మరోవైపు ధనుష్ వేస్తున్న ఈ పొలిటికల్ అడుగులు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి

# సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్



రంగారెడ్డి త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు.

భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు.

సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం

### 19వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శాకంబరీ ఉత్సవాలు
### దేదీప్యమానంగా రూపుదిద్దుకుంటున్న దుర్గమ్మ సన్నిధి.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" సోమవారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.

ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం. భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు మరియు రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు.

నాటి నుండి నేటి వరకు గత 19 సంవత్సరాలుగా దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో (ఇశ్రీ ఔత్రినీ) ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. దీనికి తోడు విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి ఈరోజు రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయి. రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు. ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా ఈవో కోరారు

# తెలంగాణలో గ్రామీణ ప్రగతికి బాటలు

హైదరాబాద్, జూలై 27, తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా హ్యామ్ విధానంలో 18,472 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల పనులకు టెండర్లు పూర్తయ్యాయి. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగులో ఆగస్టు రెండో వారంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పనులను ప్రారంభిస్తారు. రవాణా సౌకర్యం లేని 179 మారుమూల గ్రామాలకు సైతం ఈ పథకం ద్వారా కొత్త రోడ్లు దక్కనున్నాయి.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు రంగం సిద్ధమైంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన కార్యాచరణ ప్రకారం.. వచ్చే నెలలో ఈ బృహత్తర ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ముందడుగు వేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల విస్తరణ, ఆధునికీకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం నమ్ముతోంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానించేందుకు సరికొత్త ప్రణాళికలకు రూపకల్పన చేసింది. ఇప్పటికే మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలతో అనుసంధానిస్తూ డబుల్ రోడ్లు వేయగా.. ఇప్పుడు గ్రామాల్లోని రోడ్లపై సర్కార్ ఫోకస్ పెట్టింది.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ రోడ్ల నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభంకానున్నాయి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకొని కార్యచరణ సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ విధానంలో 6,703 గ్రామాలను కలుపుతూ 18,472 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రాథమిక దశలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రహదారుల విస్తరణ, పునర్నిర్మాణ పనుల నిమిత్తం ఇప్పటికే టెండర్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటివరకు ఎలాంటి రవాణా లేదా రోడ్డు సౌకర్యం నోచుకోని 179 మారుమూల గ్రామాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ 934 కిలోమీటర్ల మేర రహదారులను ప్రాధాన్య క్రమంలో నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టుకు అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం పంచాయతీరాజ్ శాఖ భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుమతి కోరుతూ అధికారికంగా లేఖ రాసింది. ఈ నెలాఖరు నాటికి ఆమోదం లభిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమోదం రాగానే... వచ్చే నెల 15 నాటికి నిర్మాణ సంస్థలతో అధికారిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆ తర్వాత ఆగస్టు రెండో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పనులు ప్రారంభమై.. రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పనులు వేగవంతం కానున్నాయి. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంటున్నారు.

# క్యూర్ లో ఇళ్ల నిర్మాణ అడుగులు

హైదరాబాద్, జూలై 27,గ్రేటర్ హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ పథకం సందేహాల నివృత్తికి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్‌సెంటర్ నంబరు 040-24603572ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రూ.10 వేల దరఖాస్తు రుసుం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తామని.. ఎటువంటి రాజకీయాలకు తావుండదని మంత్రి స్పష్టం చేశారు.క్యూర్ పరిధిలో పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేసేందుకు హౌసింగ్ బోర్డు ప్రత్యేక కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో శనివారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కాల్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు గూడు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ పథకంపై ఎలాంటి గందరగోళం, అపోహలకు గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే ఈ కాల్‌సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపుల ప్రక్రియ, ఇళ్ల కేటాయింపులపై పూర్తి అధికారిక సమాచారం కోసం ప్రజలు 040-24603572 నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. ప్రజలు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఈ కాల్ సెంటరుకు ఫోన్ చేయాలని మంత్రి కోరారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ నాలుగు భాషలలో అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనివల్ల వివిధ ప్రాంతాలకు చెందిన నగర ప్రజలు తమకు నచ్చిన భాషలో అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించడానికి వీలవుతుంది.క్యూర్ పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణ లక్ష్యంలో భాగంగా.. తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సిఫారసులకు తావులేకుండా పారదర్శక విధానాన్ని అవలంబిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే ప్రజలు తాము ఏ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుంది. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కచ్చితంగా ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తారు.దరఖాస్తు సమయంలో చెల్లించాల్సిన రూ. 10 వేల మొత్తాన్ని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి. నకిలీ దరఖాస్తులను నియంత్రించడానికి, ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతను పాటించడానికి ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరికైనా ఇల్లు మంజూరు కాకపోతే ఎలాంటి కోతలు లేకుండా ఆ మొత్తాన్ని తిరిగి అదే ఖాతాకు వాపసు పంపిస్తారు. కాగా, ఈ కాల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొని ప్రాజెక్టుకు సంబంధించిన విధివిధానాలను వివరించారు

కేటుగాళ్ల పట్ల జాగ్రత్త- సీపీ

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కేటాయింపు ప్రక్రియను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసే అవకాశం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. లబ్ధిదారులు, సాధారణ ప్రజలు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రూ.10 వేల ముందస్తు డిపాజిట్ పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ కాల్స్, మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. 'ఈ రోజే ఆఖరు తేదీ, వెంటనే చెల్లించకపోతే ఇల్లు రాదు' అంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించి సులువుగా డబ్బులు గుంజడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తారని తెలిపారు. అంతేకాకుండా.. వాట్సాప్ ద్వారా అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను పంపి మొబైల్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి లింక్స్ అస్సలు ఓపెన్ చేయవద్దని చెప్పారు.అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లను పోలి ఉండే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించి అమాయకుల వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు సేకరిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ గృహనిర్మాణ పథకంలో దళారులకు, మధ్యవర్తులకు ఎలాంటి పాత్ర లేదని సజ్జనార్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్, ఓటీపీలను అపరిచితులకు ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు. స్క్రీన్ షేరింగ్, రిమోట్ యాక్సెస్ యాప్‌లను ఇతరుల మాటలు నమ్మి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదని హెచ్చరించారు. డబ్బులు రీఫండ్ పొందడానికి ఎప్పుడూ యూపీఐ పిన్ ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అజాగ్రత్త వల్ల సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు సూచించారు.

# పాలమూరు జిల్లాల్లో మాల్దీవుల తరహాలో సోమశిల.
## టూరిజం ప్రమోషన్ ప్రోగ్రామ్

మహబూబ్ నగర్=, జూలై 27, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13.75 కోట్లతో భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నారు. సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దడంతో పాటు, దోమలపెంటలో క్రూయిజ్ విహారం, ఫర్హాబాద్‌లో సాహస క్రీడలు, చెంచు గిరిజనులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ ప్రాజెక్టును దశలవారీగా అమలు చేయనున్నారు.లాహిరి.. లాహిరి.. లాహరిలో... అంటూ అందాల నల్లమల అడవుల మధ్యలోని కృష్ణా బ్యాక్‌వాటర్‌లో బోటింగ్, సాహస క్రీడలు, ట్రెక్కింగ్ మార్గాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పర్యాటకులకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమ్రాబాద్ అడవులను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, స్థానిక చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా రూ.13.75 కోట్లతో ఎకో టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. అటవీశాఖ, అటవీ అభివృద్ధి సంస్థ, పర్యాటక అభివృద్ధి సంస్థలు ఇటీవల ఈ ప్రణాళికలపై చర్చించగా.. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట, ఫర్హాబాద్ ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లు రూపుదిద్దుకోనున్నాయి.మన్ననూర్ అభివృద్ధికి రూ.7.20 కోట్లను కేటాయించగా.. ఈ నిధులతో ఫర్హాబాద్‌లో కొత్త వాచ్ టవర్, ప్రతాపరుద్ర కోట అభివృద్ధి, ఉమామహేశ్వరం ఆలయం వద్ద గెజిబోకు రూ.70 లక్షలు, ఆధునిక సఫారీ వాహనాలు, ప్రత్యేక టూరిస్టు బస్సులకు రూ.3.5 కోట్లు, ప్రధాన ప్రవేశ ద్వారాలకు రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. ఇక కృష్ణా నది బ్యాక్‌వాటర్ అందాలతో ఆకట్టుకునే సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూ.5.50 కోట్లతో ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా హైస్పీడ్ జెట్ స్కీయింగ్‌కు రూ.కోటి, ఎకో ఫ్రెండ్లీ వసతికి రూ.కోటి, సన్‌సెట్ బోటింగ్‌కు రూ.1.50 కోట్లు, ట్రైల్స్, ఏటీవీ రూట్లు, వ్యూపాయింట్లకు రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నారు.సలేశ్వరం-మన్ననూర్ సర్క్యూట్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా.. ఇక్కడ మన్ననూర్ గేట్‌వే, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ట్రెక్కింగ్, సందర్శకుల ప్రవేశ-నిష్క్రమణ వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. చెంచుల జీవన విధానం తెలుసుకునే కేంద్రం, సావనీర్ షాప్‌లను కూడా ఇక్కడ అభివృద్ధి చేయనున్నారు. మరోవైపు దోమలపెంటలో కృష్ణా బ్యాక్‌వాటర్‌లో దోమలపెంట నుంచి అక్కమహాదేవి గుహల వరకు క్రూయిజ్ బోటు సేవలను ప్రారంభించనున్నారు. ఒక్కోటి 12 సీట్లు ఉండే మూడు బోట్లతో ఈ సేవలను నిర్వహించడానికి రూ.55 లక్షలు కేటాయించారు. సందర్శకుల వసతి, వ్యూపాయింట్ల ఏర్పాటు ద్వారా దోమలపెంటను కొత్త పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రాజెక్టును అత్యంత వ్యూహాత్మకంగా మూడు దశల్లో అమలు చేయనున్నారు. తొలి దశలో 2026-27 నాటికి సలేశ్వరం సర్క్యూట్, సోమశిల, దోమలపెంట మార్గాలను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో 2027-29 నాటికి ఫర్హాబాద్ వాచ్ టవర్, ప్రతాపరుద్ర కోట, ఉమామహేశ్వరం గెజిబో, సోమశిలలో జెట్ స్కీయింగ్, సన్‌సెట్ బోటింగ్, దోమలపెంట క్రూయిజ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. తుది దశగా 2030 నాటికి కొత్త సఫారీ వాహనాలు, సోమశిలలో ఎకో ఫ్రెండ్లీ రిసార్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# 2019లో టీడీపీ ఓడిపోవడానికి కాపు ఉద్యమం కారణం కాదు

### బోండా ఉమా వ్యాఖ్యలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ కౌంటర్

పిఠాపురం టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ కౌంటర్ ఇచ్చారు. బోండా ఉమా తన వ్యక్తిగత వ్యాఖ్యలను పార్టీకి అన్వయించడం సరికాదు. కాపులకు చంద్రబాబు చేసినంత మేలు ఎవరూ చేయలేదని అన్నారు.

2019లో "ఒక్క ఛాన్స్ ఇవ్వండి" అని జగన్ అడగడం వల్లే ప్రజలు అతనికి ఓట్లు వేశారు. అంతేకానీ కాపు ఉద్యమం వల్ల టీడీపీ ఓడిపోయిందనే వాదనలో వాస్తవం లేదు. టీడీపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముందు, "ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. పార్టీకి దీనితో సంబంధం లేదు" అని చెప్పడం మంచిదని అన్నారు.

# సిరిసిల్లలో ఏఐ టీచర్

సిరిసిల్ల, జూలై 27, తెలంగాణ విద్యారంగంలో మరో వినూత్న అడుగు పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలి హ్యూమనాయిడ్ రోబో టీచర్ అందుబాటులోకి వచ్చింది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్‌ను పాఠశాలకు బహుమతిగా అందించారు. బెంగళూరుకు చెందిన ఇండస్ సంస్థ రూపొందించిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ విద్యార్థులతో నేరుగా సంభాషించడంతోపాటు.. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.. పాఠ్యాంశాలను సులభంగా వివరించడం వంటి ప్రత్యేక సామర్థ్యాలను కలిగి ఉంది.ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబో టీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆ హ్యూమనాయిడ్ రోబో టీచర్‌తో మాట్లాడేందుకు, సందేహాలు అడగేందుకు ఆసక్తి చూపగా.. కొత్త తరహా ఏఐ బోధన వారిని చాలా బాగా ఆకర్షించింది. విజువల్ ప్రజెంటేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సమాధానాలతో పాఠాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పొరేట్, ఇంటర్నేషనల్ లెవల్ టెక్నాలజీ విద్యను చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇండస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. శాస్త్ర విజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ విప్లవానికి ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ నాంది పలుకుతుందని.. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ తరహా సదుపాయాలు విస్తరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రోన్ అకాడమీ...

హైదరాబాద్, జూలై 27, తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. : సినిమాల్లో కనిపించే అద్భుతమైన డ్రోన్ షాట్లు, రాజకీయ ర్యాలీల్లో తీసే ఏరియల్ వీడియోలు చూసి చాలా మంది డ్రోన్ ఎగరేయాలని అనుకుంటుంటారు. అయితే డ్రోన్‌ను ప్రొఫెషనల్‌గా నడపడం ఒక ప్రత్యేక నైపుణ్యం. అలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. అయితే, ఆధాయం విషయానికి వస్తే.. డ్రోన్ పైలెట్ ఆదాయం మీరు ఎంచుకున్న రంగాన్ని బట్టి మారుతుంది. వేలల్లో నుంచి లక్షల్లో కూడా ఆదాయం లభిస్తుంది.డ్రోన్ అంటే కేవలం ఒకే రకం కాదు. వినియోగాన్ని బట్టి అనేక రకాల డ్రోన్లు ఉంటాయి. వాటి పనితీరు, వినియోగం, భద్రతా నియమాలు, ఆపరేషన్ విధానాలపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి సర్టిఫికెట్ అందుతుంది. దేశంలో విమాన పైలెట్లకు కూడా ఇదే సంస్థ గుర్తింపు ఇస్తుండటంతో ఈ సర్టిఫికెట్‌కు మంచి ప్రాధాన్యం ఉంది.తెలంగాణ ప్రభుత్వం దీనికోసం ఒక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఈ వెబ్ సైట్ లోకి వెళితే మీకు అందులో ఆప్షన్స్ వస్తాయి.

అందులో ఎన్ రోల్ ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే మీకు ఈ సంస్థ అందిస్తున్న కోర్సుల డిటెయిల్స్ కనిపిస్తాయి.

అందుబాటులో ఉన్న కోర్సులు..

డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలెట్ ట్రైనింగ్

ఈ కోర్సులో చిన్న, మధ్య తరహా డ్రోన్లను సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్, టర్నింగ్ చేయడం నుంచి పూర్తి స్థాయి ఆపరేషన్ వరకు నేర్పిస్తారు. డ్రోన్ పైలెట్‌గా కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ కోర్సు.

రెండు రోజుల డ్రోన్ వర్క్‌షాప్..

ఇప్పటికే డ్రోన్ ఎగరేయడం తెలిసిన వారికి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్, కొత్త మోడళ్లపై అవగాహన కల్పించే శిక్షణ.వ్యవసాయ డ్రోన్ల ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేసే విధానం నేర్పిస్తారు. డ్రోన్ ట్యాంక్ నింపడం, సమానంగా స్ప్రేయింగ్ చేయడం, సురక్షిత వినియోగంపై శిక్షణ ఉంటుంది.డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధానం నేర్పిస్తారు. పోలీస్ శాఖ, రాజకీయ ర్యాలీలు, పెళ్లిళ్లు, ఈవెంట్లు, వీడియో షూటింగ్‌లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.డ్రోన్ ద్వారా భూసర్వే, మ్యాపింగ్, డేటా విశ్లేషణ వంటి నైపుణ్యాలు నేర్పిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ సర్వేల్లో వీటికి మంచి డిమాండ్ ఉంది.వ్యవసాయ డ్రోన్లను అసెంబుల్ చేయడం, లోపాలు గుర్తించడం, మరమ్మతులు చేయడం వంటి సాంకేతిక శిక్షణ అందిస్తారు.డ్రోన్ రంగంలో అత్యధిక అవకాశాలు ఉన్న విభాగాల్లో డ్రోన్ మ్యాపింగ్ ఒకటి. భూముల విస్తీర్ణం, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ స్థలాల సర్వే, మ్యాపింగ్ వంటి పనులు ఇందులో భాగం. సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణా నైపుణ్యం ఉన్న వారికి ఈ విభాగంలో మంచి ఆదాయం, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి

# ఏసీబీ హంట్...

## భయపడుతున్న అవినీతి అధికారులు

హైదరాబాద్, జూలై 27, పుట్టల నుంచి పాములు బయటికి వస్తున్నాయి అనే విధంగా తెలంగాణలో అవినీతి అధికారుల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఏసీబీ దాడులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగుతున్నాయి. ఇన్నాళ్లుగా చిన్న స్థాయి అధికారుల మీద పడ్డ శాఖ ఇప్పుడు పెద్ద తలకాయల మీద దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీకి పూర్తి స్థాయి స్వేచ్ఛ ఇవ్వడంతో అధికారులు ఎవరిని వదిలిపెట్టకుండా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేవలం సాధారణ తనిఖీలు కాకుండా పక్కా సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో వేళ్లూనుకున్న లంచావతారాలను పట్టుకోవడానికి ఏకంగా ఒక పెద్ద వ్యూహాత్మక ఆపరేషన్‌ను ప్రారంభించారు.అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటివరకు ప్రధానంగా రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖల మీదనే ప్రధానంగా దృష్టి సారించారు. ఈ దాడులలో పట్టుబడిన వారిలో ఎక్కువగా గ్రూప్ వన్, గ్రూప్ టూ కేడర్‌కు చెందిన అధికారులే ఉన్నారు. అయితే ఇప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో పాటు ఏకంగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల అవినీతి బాగోతం మీద కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు స్పష్టమైన సమాచారం వస్తోంది. ఇటీవల పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డీఎస్పీ సంగిరెడ్డి భీమిరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. సరిగ్గా 2019 నాటి పాత కేసును మళ్లీ తవ్వి తీసిన పోలీసులు అతని అక్రమ సామ్రాజ్యాన్ని మొత్తం బట్టబయలు చేశారు. కేవలం ఒక డీఎస్పీ స్థాయి అధికారి ఏకంగా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులను కూడబెట్టడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన ఒక ఏఈ స్థాయి అధికారి కూడా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అయితే వీరంతా కూడా కేవలం బినామీలు మాత్రమేనని, అసలు సూత్రధారులు, పాత్రధారులు తెరవెనుక వేరే ఉన్నారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. కొంతకాలంగా కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. వారంతా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఆస్తులు సంపాదించారనే పక్కా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు సమగ్రమైన వివరాలు సేకరించి రంగంలోకి దిగారు. అక్రమంగా సంపాదించిన అధికారుల చిట్టా మొత్తం సిద్ధం చేసుకున్న అధికారులు త్వరలోనే వారిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర బ్యూరోక్రసీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ దాడుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుగులేకుండా చెలామణి అయిన కొందరు ఉన్నతాధికారులు ఇప్పుడు ఏసీబీ నిఘా నీడలో భయంతో వణికిపోతున్నారు. పదేళ్ల కాలంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులకు కొమ్ముకాసిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇప్పుడు ఏసీబీ ఉచ్చులో చిక్కుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. పాముల వేట ముగిసి ఇప్పుడు అసలైన అనకొండల గుట్టు రట్టవుతుండటంతో రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చ జరుగుతోంది. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా వేల కోట్ల విలువైన బినామీ ఆస్తులను జప్తు చేసే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఈ దాడులతో కింది స్థాయి ఉద్యోగులు సైతం లంచాలు తీసుకోవడానికి భయపడేలా అధికార యంత్రాంగంలో ఒక సరికొత్త భయం, స్పష్టమైన మార్పు స్పష్టంగా కనిపిస్తున్నాయి

### టీడీపీ ఎమ్మెల్యేతో మాకు ప్రాణహాని

అనంతపురంతాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిపై వైసీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేసారు. ఎమ్మెల్యేతో మాకు ప్రాణహాని వుందని పిర్యాదు చేసారు. 24 మంది వైసీపీ నేతల అంతు చూస్తానని టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి బెదిరించారు. ఇటీవల వైసీపీ నేతలపై దాడులు, ఇళ్ల వద్ద టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి హంగామా సృష్టించారని ఆరోపించారు.తాడిపత్రి టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేసారు.

# ఎవరినీ అడగని వివరణలు నన్నెందుకు అడుగుతున్నారు

## టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



ఒక కార్యక్రమంలో వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పక్కన కూర్చోవడం పై చెలరేగిన వివాదంపై టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేసారు. ఎవరినీ అడగని వివరణలు నన్నెందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. త్వరలో రాజకీయాలకు అతీతంగా కాపులు అందరూ ఏకం అవుతారు. గతంలో వైసీపీ నాయకుడు నిర్వహించిన సభకు జ్యోతుల నెహ్రూ, వంగవీటి రాధా వెళ్లారు, వాళ్లను ఇలాగే వివరణ అడిగారా అని అన్?నారు.

నేను వైసీపీ నాయకులు నిర్వహించిన సభకు వెళ్లలేదు, జనసేన మాజీ నాయకుడు దాసరి రాము నిర్వహించిన ముద్రగడ పద్మనాభం సంతాప సభకు మాత్రమే వెళ్లాను. అక్కడ అంబటి రాంబాబు కనిపిస్తే మర్యాదపూర్వకంగా పలకరించాను. వంగవీటి రాధా, జ్యోతుల నెహ్రూ కూడా గతంలో వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా నిర్వహించిన సంతాప సభకు వెళ్లి, బొత్స సత్యనారాయణ లాంటి వైసీపీ నాయకులతో మాట్లాడారు. వాళ్లను కూడా పార్టీ వివరణ అడుగుతుందా? ఎవరి విషయంలో లేని వివాదాలు, వివరణలు నా విషయంలోనే ఎందుకు వస్తున్నాయి ? సమయం వచ్చినప్పుడు ఈ అంశంపై వివరణ ఇస్తానని అన్నారు.

## టీఆర్పీ పార్టీ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్ పై పీడీ యాక్ట్ నమోదు

### పరారీలో వట్టె జానయ్య యాదవ్



సూర్యాపేట టీఆర్పీ పార్టీ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్ పై అధికారులు పీడీ యాక్ట్ నమోదు చేసారు. రూ.73 కోట్ల విలువైన ధాన్యాన్ని వట్టె జానయ్య పక్కదారి పట్టించాడని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్ధారించారు. సూర్యాపేట జిల్లా బాలెంల పరిధిలోని వజ్ర రైస్ కార్పొరేషన్, వజ్ర వికాస్ రైస్ మార్టలో రూ.73 కోట్ల విలువైన 29,188 టన్నుల ధాన్యాన్ని వట్టె జానయ్య యాదవ్ మాయం చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల వట్టె జానయ్య యాదవ్ కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేసారు. వడ్లను అక్రమంగా తరలిస్తున్న లారీలను అదుపులోకి తీసుకుని, రెండు మిల్లులలోని ధాన్యాన్ని సీజ్ చేసారు.

## ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నేతలు కబ్జా చేస్తున్నారు

### ఎమ్మెల్యే మాధవరం

హైదాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# కృష్ణా జిల్లాలో మంత్రి నారా లోకేష్ కు

## అడుగడుగునా జననీరాజనం



పెనమలూరు కృష్ణా జిల్లాలో మంత్రి నారా లోకేష్ కు అడుగడుగునా జననీరాజనం లభించింది. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం ఈడుపుగల్లు క్రాస్ రోడ్డు వద్ద మంత్రి లోకేష్ కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ కు మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము తదితరులు స్వాగతం పలికారు. ఈడుపుగల్లు క్రాస్ రోడ్డు నుంచి పునాదిపాడుకు మంత్రి లోకేష్ భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రతిఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగిన మంత్రి నారా లోకేష్, కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు

హైదరాబాద్ మాజీ రాష్ట్రపతి ‘భారతరత్న’ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి వినమ్ర నివాళులర్పించారు. భారత అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధిలో విశేష కృషి చేసి, రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో డాక్టర్ అబ్దుల్ కలాం పాత్ర చిరస్మరణీయమని స్మరించుకున్నారు.

రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా, ఉపాధ్యాయుడిగా వారు చూపిన నిబద్ధత, నిరాడంబర జీవనం, అసాధారణ ప్రతిభకు, అచంచలమైన దేశభక్తికి ప్రతీకగా నిలిచిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## మైక్రో ఇరిగేషన్‌తోనే ఎల్‌నినోను ఎదుర్కోవడం సాధ్యం

**(హెచ్.ప్రతాప్)**

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. అందులో ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కరువు పరిస్థితులు ఏర్పడటం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వ్యవసాయాధారిత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి ప్రాంతాల్లో ఈ ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించే మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) విధానమే రైతులకు భరోసానిచ్చే శాశ్వత పరిష్కారంగా నిలుస్తోంది.

సాంప్రదాయ సేద్య విధానాల్లో అధిక మొత్తంలో నీరు వృథా అవుతుంది. కానీ మైక్రో ఇరిగేషన్ ద్వారా మొక్కలకు అవసరమైనంత నీరు మాత్రమే నేరుగా వేర్లకు చేరుతుంది. దీంతో నీటి వినియోగం 40 నుంచి 60 శాతం వరకు తగ్గడమే కాకుండా, పంట దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. నీటితో పాటు ఎరువులను కూడా సమర్థంగా అందించవచ్చనే ప్రత్యేక ప్రయోజనం ఈ విధానంలో ఉంది.

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్న తరుణంలో ప్రతి నీటి చుక్కను విలువైన వనరుగా భావించాల్సిన అవసరం ఉంది. చెరువులు, కాలువలు, బోర్లు ఆశించిన స్థాయిలో నీటిని అందించలేని పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక దిగుబడిని సాధించే మైక్రో ఇరిగేషన్ రైతులకు వరంగా మారుతుంది. ముఖ్యంగా ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, కూరగాయల సాగు, చెరకు, పత్తి వంటి పంటలకు ఈ విధానం అత్యంత అనుకూలంగా ఉంటుంది.

మైక్రో ఇరిగేషన్‌ను విస్తృతంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు సబ్సిడీలు, సాంకేతిక మార్గదర్శకాలు, రైతులకు శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తరించాలి. రైతులు కూడా సాంప్రదాయ నీటి వినియోగ పద్ధతుల నుంచి ఆధునిక సేద్య విధానాల వైపు అడుగులు వేయాలి. వర్షపు నీటి సంరక్షణ, సూక్ష్మ సేద్యం, పంటల వైవిధ్యీకరణ వంటి చర్యలను సమన్వయం చేస్తే వాతావరణ మార్పుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. వ్యవసాయ భవిష్యత్తు నీటి వినియోగ సామర్థ్యంపై ఆధారపడి ఉన్న ఈ కాలంలో మైక్రో ఇరిగేషన్ కేవలం ఒక సాంకేతిక పరిజ్ఞానం కాదు; అది నీటి భద్రతకు, రైతుల ఆదాయ స్థిరత్వానికి, ఆహార భద్రతకు కీలకమైన సాధనం. ఎల్‌నినో వంటి ప్రకృతి సవాళ్లను ఎదుర్కొని వ్యవసాయాన్ని నిలబెట్టాలంటే ప్రతి చుక్క నీటిని ఆదా చేసే సూక్ష్మ సేద్యమే అత్యంత సమర్థమైన మార్గం.

## కుందారం గణేశాచారికి విశ్వబ్రాహ్మణ జాతిరత్నం నంది అవార్డు ప్రధానం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ జులై 27; లెజెండ్ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ తరపున ఆర్గనేషన్ చైర్మన్ అక్కినపల్లి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఉత్సవం బ్యాంకు డాల్ ఎల్బీనగర్ లో సమాజానికి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న విశ్వబ్రాహ్మణ జాతిరత్నం కుందారం గణేశాచారికి నంది అవార్డు ప్రధానం చేయడం అయినది జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి అమృతస్థాలచే కుందారం గణేష్ చారి కి నంది అవార్డు ప్రధాన చేయబడినది ఎన్టీ రామారావు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు దాదాపు పదిమంది ముఖ్యమంత్రిలతో విశ్వబ్రాహ్మణుల సమస్యలపై మరియు బీసీ సమస్యలపై గల్లి నుంచి ఢిల్లీ వరకు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న గణేష్ చారి గారిని నంది అవార్డుతో సన్మానించడం అయినది ఎన్నో రోజులుగా భారత ప్రధాని రాష్ట్రపతి కేంద్ర మంత్రులతో సమస్యలపై పోరాడుతున్న గణేష్ చారి గారికి ఈ అవార్డు ప్రధానం చేయబడినది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గణేష్ సేవలు గుర్తించి రాష్ట్రపతి అవార్డు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మేరు సంఘం భాస్కర్ సతీష్ చారి విజయ్ నాయక్ రాజు శ్యామల విమల లక్ష్మి వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఎరుగని పద్ధతిలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది హాజరైన్నారు.

## ఐ ఎఫ్ టి యు 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి : రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ పిలువు.




**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-27, ప్రజాబలం ప్రతినిధి:** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) 4వ రాష్ట్ర మహాసభలు 22, 23ఆగస్టు 2026 తేదీలలో గోదావరిఖని అడ్డగుంట సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్టు ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ అన్నారు. మహాసభల కరపత్రాలను ఈరోజు తిలక్ నగర్ లోని ఐఎఫ్ టియు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక వర్గ ప్రయోజనాలకోసం ఐఎఫ్ టి యు రాజీలేని పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. విప్లవ కార్మికొద్యమంలో అమరులైన కామ్రేడ్ మధుసూదన్ రాజ్, కంది రాజారత్నం, మొండన్న, కుమారస్వామి, యు. రాములన్న, ఎస్.రాజమల్లు, జిన్నా అశోక్ విప్లవ వారసత్వాన్ని సమున్నతంగా ఎత్తిపడుతూ అమరులదారిలో మునుముందుకే పోతుందాన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కీ విరుద్ధంగా కార్పొరేట్ సంస్థల కు కేంద్రంలోని మోడీ అమిత్ షా ప్రభుత్వం ఈ దేశ సంపద దోసిపెడుతున్నారు. త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులు హరించి కోడ్ లుగా కుదించి కార్మికులకు పని భద్రత, ఉపాధి హక్కు హరించి వేశారు. కార్మిక వర్గ పోరాటలను మరింత పదును పెట్టుకొనుటకు ఈ మహాసభలు భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకుంటుందన్నారు. గోదావరిఖనిలో జరుగు ఐఎఫ్ టియు 4వ రాష్ట్ర మహాసభలకు సింగరేణి సంఘాటీత -అసంఘాటీత కార్మిక వర్గం, ప్రజలు, విద్యార్థి యువత, మేధావులు, ప్రజస్వామిక వాదులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

కరపత్రల ఆవిష్కరణ సభలో ఐ ఎఫ్ టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దాముఖ లక్ష్మణ్, ఇ. రాజేందర్, భూసిపాక దేవన్న,ముత్తన్న, రాయపోశం, ఐలన్న, మహిపాల్ రెడ్డి, ఆనంద్, రమేష్,యతిరాజ్ శ్రీనివాస్, పిఓడబ్ల్యు నాయకురాలు తిరుమల, భూసిపాక సుశీల తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ దేశ సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మహోన్నతమైన సేవలు అందిస్తూ, ధైర్యం, క్రమశిక్షణ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) వీర జవాన్లందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడం, శాంతిభద్రతలను పరిరక్షించడం, దేశ అంతర్గత భద్రతను కాపాడడంలో సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో నిలిచిందని అన్నారు. దేశ ప్రజల భద్రత కోసం సేవ దృక్పథం, విధేయతతో నిరంతరం విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ దళాల సేవలు ప్రతి పౌరుడికి గర్వకారణమని, వారి అంకితభావం, దేశభక్తి, నిస్వార్థ సేవా తత్వం యువతకు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## డిబిసిడిఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

### శాఖాపరమైన సమగ్ర విచారణ జరపాలి PDSU రాష్ట్ర అధ్యక్షుడు కె. పవన్ కుమార్ డిమాండ్




**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి:** వనపర్తి జులై 27 ;వనపర్తి జిల్లా DBCDOను తక్షణమే సస్పెండ్ చేసి, సమగ్ర శాఖాపరమైన విచారణతో పాటు క్రిమినల్ విచారణ జరపాలి -- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ(PDSU) రాష్ట్ర అధ్యక్షుడు కె. పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల భద్రతలో లోపాలు, హాస్టళ్ల నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు అత్యంత ఆందోళనకరమైన విషయం

గత సంవత్సరం (2025 నవంబర్) కొత్తకోట ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి చెందిన ఆత్మకూరు విద్యార్థి నందు హాస్టల్ పర్యవేక్షణలో లోపాల కారణంగా బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.

అలాగే కొత్తకోట ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో 31 మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రిలో చేరిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాంటి ఘటనల అనంతరం సంబంధిత అధికారులను తాత్కాలికంగా సస్పెండ్ చేసి, తిరిగి అదే హాస్టల్‌లో పోస్టింగ్ ఇవ్వడం ప్రభుత్వ పరిపాలనపై అనుమానాలకు తావిస్తోంది. ఈ నిర్ణయాలు ఏ నిబంధనల ప్రకారం తీసుకున్నారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

వనపర్తి ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ఒక విద్యార్థిని అదృశ్యమైన ఘటనలో, పోలీసు స్టేషన్‌లో ఖీ×= నమోదు అయ్యే వరకు సంబంధిత అధికారులు శాఖకు, జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. వాస్తవాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

అలాగే ఒక హాస్టల్ వార్డెన్ గత అనేక సంవత్సరాలుగా అదే జిల్లాలో కొనసాగుతూ, బదిలీ అనంతరం తిరిగి డిప్యూటేషన్‌పై వచ్చిన విధానం, విద్యార్థుల హాజరు, ఆహార సరఫరా, నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలను స్వతంత్రంగా విచారించాలి.

వనపర్తి ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో హాస్టల్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు, ప్రవేశాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా అత్యంత తీవ్రమైనవి. ఈ అంశాలపై జిల్లా స్థాయి లేదా విజిలెన్స్ విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి.

ఇటీవల (ఈ నెల 25వ తేదీన) ఆత్మకూరుకు చెందిన డిగ్రీ విద్యార్థి హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో బయటకు వెళ్లి కాలువలో పడి మరణించిన ఘటనపై కూడా పూర్తి స్థాయి మేజిస్ట్రియల్ విచారణ నిర్వహించి బాధ్యులను గుర్తించాలన్నారు.

ఈ అన్ని ఘటనల నేపథ్యంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి (ణదీజణూ) తన పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారా అనే అంశంపై శాఖాపరమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ణదీజణూ పర్యవేక్షణలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ప్రధాన లోపాలు:

బీసీ హాస్టళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించకపోవడం

విద్యార్థుల హాజరు, ప్రవేశాల ధృవీకరణలో నిర్లక్ష్యం.

ఆహార నాణ్యత, పరిమాణాన్ని పర్యవేక్షించడంలో వైఫల్యం.

ప్రభుత్వ నిధుల వినియోగంపై సమీక్ష లేకపోవడం.

స్టాక్ రిజిస్టర్లు, క్యాష్ బుక్స్, బిల్లులు, వౌచర్లను పరిశీలించకపోవడం- నకిలీ బిల్లులు, డూప్లికేట్ క్లెయిమ్‌లు వంటి ఆరోపణలను గుర్తించి చర్యలు తీసుకోకపోవడం-

నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం.

ప్రభుత్వ ఉత్తర్వులు (+ూం), శాఖ మార్గదర్శకాల అమలును పర్యవేక్షించడంలో విఫలం కావడం.

తనిఖీ నివేదికలను ఉన్నతాధికారులకు సమయానికి సమర్పించకపోవడం.

పర్యవేక్షణలో నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భద్రత, సంక్షేమం దెబ్బతినడం మరియు ప్రభుత్వానికి ఆర్థిక నష్టం కలిగే పరిస్థితులు ఏర్పడినట్లు వచ్చిన ఆరోపణలు.

ౣణాఖ డిమాండ్లు:

1 వనపర్తి జిల్లా ణదీజణూను విచారణ పూర్తయ్యే వరకు తక్షణమే సస్పెండ్ చేయాలి. 2. సంబంధిత హాస్టల్ వార్డెన్లపై శాఖాపరమైన మరియు అవసరమైతే క్రిమినల్ విచారణ చేపట్టాలి. 3. విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజన్, మిస్సింగ్ ఘటనలపై న్యాయపరమైన లేదా మేజిస్ట్రియల్ విచారణ జరపాలి. 4. బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రస్థాయి ప్రత్యేక బృందంతో అన్ని హాస్టళ్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. 5. బాధ్యులపై సేవా నియమావళి మరియు వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. 6. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్టల్‌లో బాధ్యతాయుతమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలి.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్



హైద్రాబాద్ జులై 27 ; జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశంలో బీసీల సమస్యలపై తనవంతు పోరాటాన్ని చేస్తానన్నారు .

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కేంద్రం బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలని

ఆంధ్రప్రదేశ్ -- తెలంగాణ మాదిరిగా హాస్టళ్ళు -- గురుకుల పాఠశాలల పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చెయ్యాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగ బద్ధమైన సంస్థగా జాతీయ బి.సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.తనకు ఈ పదవిని ఇచ్చిన ర్యాగా అరుణ్ కుమార్ కు రామకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు .

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

హైదరాబాద్, జూలై 27, ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది.

# వేములవాడ దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు




**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, జూలై 27:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈఓ) ఎల్. రమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో పదోన్నతి ఉత్తర్వులను సంబంధిత ఉద్యోగులకు అందజేసి అభినందించారు.పదోన్నతి పొందిన వారిలో పారువెల్లి భాను శర్మ ప్రధాన అర్చకులుగా, కూరగాయల శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్‌గా, మేకల వెంకటేష్ జూనియర్ అసిస్టెంట్‌గా నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఈఓ ఎల్. రమాదేవి మాట్లాడుతూ, పదోన్నతి పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, భక్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు దేవస్థానం అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఆలయ ఉద్యోగులు, ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.పదోన్నతి పొందిన ఉద్యోగులు తమపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన దేవస్థానం ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# గర్భంలో శిశువు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూలై-27, ప్రజాబలం ప్రతినిధి:** గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా వెల్లడించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ జిల్లా సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గర్భంలోని శిశువు లింగాన్ని వెల్లడించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారం ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు, లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో అన్ని నిబంధనలు పాటించేలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, గర్భిణుల సంక్షేమం, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. పవిత్ర,ప్రోగ్రాం అధికారి లక్ష్మీ భవాని, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీరాములు, సంబంధిత ఎస్ఐ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో 55 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ


అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
https://mis.tgwdcw.in/

| | | |
|---|---|---|
| 1 | సిరిసిల్ల | 43 |
| 2 | వేములవాడ | 12 |
| | మొత్తము | 55 |

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 27(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 55 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో 43, వేములవాడ ప్రాజెక్టు పరిధిలో 12 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి.వయోపరిమితి 01/07/2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.అభ్యర్థి తప్పనిసరిగా సంబంధిత గ్రామం లేదా పట్టణ వార్డుకు చెందిన స్థానిక వాస్తవ్యురాలై ఉండాలి. (తహసిల్దార్ జారీ చేసిన ఏడాది లోపు నివాస ధ్రువీకరణ పత్రం తప్పనిసరి). ఎంపిక విధానం మొత్తం 100 మార్కులకు గాను ఇంటర్ మార్కులకు 70, ప్రత్యేక కేటగిరీలకు (అనాథలు-10, వితంతువులు-5, దివ్యాంగులు-5) 20, జిల్లా ఎంపిక కమిటీ ఇంటర్వ్యూకి 10 మార్కులు కేటాయిస్తారు.దరఖాస్తు విధానం ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూలై 28 ఉదయం 11:30 గంటల నుండి ఆగస్టు 07 సాయంత్రం 5:00 గంటల వరకు https://mis.tgwdcw.in/ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మ్యాన్యువల్ అప్లికేషన్లు స్వీకరించబడవని స్పష్టం చేశారు.

# కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం,డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లిమండలం మొగిలి గుండ్ల గ్రామంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికివికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే లిగ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతంచేసే దిశగా కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని అన్నారు

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వంమే అని అన్నారు


ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి యూత్ అధ్యక్షులు మధుకర్ పిఎసిఎస్ డైరెక్టర్ యాదయ్య మాజీ కోఆప్షన్ సోహెల్ నాయకులు మంగలి రమేష్ బట్టు రమేష్ నాయక్ గౌడ్ అంజయ్య గౌడ్ మైనార్టీ అధ్యక్షుడు షఫీ మాజీ సర్పంచ్ అశోక్ మాజీ ఉప సర్పంచ్ శివన్న రవి శివాజీ సుకుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే తో ఘనపూర్ సంతోష్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మొగిలి గుండ్ల గ్రామంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కార్యకర్తలు నాయకులు బిఆర్ ఎస్ కుటుంబ సభ్యులు భయపడవలసిన అవసరం లేదు రాబోయే ప్రభుత్వం మనదే మళ్లీ సారీ వస్తాడు సర్కారు మనదే అందులో నపడవలసిన అవసరం లేదు అని కార్యకర్తలకు తెలిపారు కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామాల పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని గణపురం సంతోష్ తెలిపారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం . జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జులై 27( ప్రజాబలం ప్రతినిధి )**బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రతీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం చేపట్టిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ 17 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై చట్టప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించి నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని స్పష్టం చేశారు.

# మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళ కార్యకర్త మ్యాతారి నవనీత అనారోగ్యం తో ఆకస్మికంగా మరణించడం జరిగింది

ఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలుఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మాజీ ఎంపీటీసీ రవి మైనారిటీ అధ్యక్షులు షఫీ నాయకులు వికాస్ సునీల్ బాలేష్ నవీన్ లక్ష్మణ్ జీవన్ నాగేష్ తదితరులు మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

## ఒక గంటలో 60,352 ఎర్రచందనం మొక్కలు నాటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్, జూలై 27, 2026: పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి మరియు ఎర్రచందనం సాగు ప్రోత్సాహంలో మరో చారిత్రాత్మక ఘట్టాన్ని సృష్టిస్తూ సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్రతిష్టాత్మక Guinness World RecordqT సొంతం చేసుకుంది.

2026 జూలై 26న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒడూరులో, సంస్థ వ్యవస్థాపకులు శ్రీ చామకూరి శ్రీనివాసరావు గారి నాయకత్వంలో నిర్వహించిన మహా వృక్షారోపణ కార్యక్రమంలో "ఒక గంటలో అత్యధిక ఎర్రచందనం మొక్కలను బృందంగా నాటిన ఘనత" సాధించి ప్రపంచ ప్రఖ్యాత Guinness World Recordను కైవసం చేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో నమోదైన ప్రపంచ రికార్డులో 30,000 మొక్కలు మాత్రమే ఒక గంటలో నాటగా, సాయి ప్రాపర్టీస్ ౚ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఆ రికార్డును భారీ తేడాతో అధిగమిస్తూ కేవలం ఒక గంటలో 60,352 ఎర్రచందనం మొక్కలను నాటి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ విజయంతో సంస్థ ప్రపంచ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును చాటుకుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ (సేల్స్) శ్రీ కె.ఎస్.వి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, "ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కేవలం ఒక ప్రపంచ రికార్డు మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణకు, హరిత భారత నిర్మాణానికి, ఎర్రచందనం సాగు ప్రోత్సాహానికి మా సంస్థ చేస్తున్న కృషికి ప్రపంచ స్థాయిలో లభించిన గుర్తింపు. రైతులకు ఆర్థికంగా లాభదాయకమైన ఎర్రచందనం సాగును మరింత విస్తరించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలతో సమాజానికి సేవ చేయడానికి మా సంస్థ కట్టుబడి ఉంది" అని తెలిపారు.

సాయి ప్రాపర్టీస్ ౚ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎర్రచందనం సాగును ప్రోత్సహిస్తూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం, నాణ్యమైన మొక్కలు, నిర్వహణలో సహకారం అందిస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను కల్పించే దిశగా కృషి చేస్తోంది.

ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనతో సాయి ప్రాపర్టీస్ ౚ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎర్రచందనం సాగు, హరితాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్
K.S.V. Raghavendra rao
President ( Sales)
సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

## చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వాలి . జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై -27( ప్రజాబలం ప్రతినిధి )**చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 భాగంగా చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసే విధానాలకు సంబంధించి నాలుగు రకాల చెత్త డబ్బాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద సోమవారం ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆకుపచ్చ డబ్బా తడి చెత్త కోసం.. నీలం కలర్ డబ్బా పొడి చెత్త కోసం.. ఎరుపు డబ్బా శానిటరీ చెత్త కోసం. నలుపు రంగు డబ్బా హానికరమైన ప్రత్యేకమైన చెత్త కొరకు ఉపయోగించాల్సిందిగా తెలియజేసేందుకు ఏర్పాటు చేశారు. చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రతి ఒక్కరూ ఇంటి వద్దే చెత్తను విభజించి గ్రామపంచాయతీ వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ను అందరూ పాటించి చెత్తను సరైన విధానంలో నిర్వహణ చేసి గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

### తిరస్కరణకు కారణాలు తప్పనిసరిగా తెలియజేయాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాబలం):**ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను ఆలస్యం చేయకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్--మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 106 దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలకోర్చి ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టడం అధికారుల బాధ్యత అని అన్నారు. అందిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.

తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో కారణాలను అర్జీదారులకు స్పష్టంగా, వివరంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్వీకరించిన ప్రతి అర్జీపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొంపల్లి--బహదూర్‌పల్లి రోడ్డు పనులు సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలి

### భూనిర్వాసితులకు ముందుగా పరిహారం.. ఆగస్టు 15లోగా విద్యుత్ స్తంభాల తరలింపు పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాబలం):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొంపల్లి--బహదూర్‌పల్లి, మియాపూర్--గండిమైసమ్మ చౌరస్తా రహదారుల అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రికి కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి ముందుగానే నష్టపరిహారం చెల్లించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అనుమతులు త్వరగా సాధించి, ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. విద్యుత్ శాఖ చేపడుతున్న ఎలక్ట్రిక్ పోల్స్ మార్పిడి పనులను గడువులోగా పూర్తి చేయాలని టీజీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.

దూలపల్లి, బహదూర్‌పల్లి గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంతో వేగవంతం చేయాలని కొంపల్లి, దుండిగల్ డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. అటవీ ప్రాంతంలోని అన్ని విద్యుత్ స్తంభాలను ఆగస్టు 15లోగా హెచ్ఎండీఏ సమన్వయంతో తరలించాలని, అనంతరం మిగిలిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి సెప్టెంబరు నెలాఖరులోగా మొత్తం పనులను పూర్తి చేయాలని హెచ్ఎండీఏ అధికారులను మంత్రి ఆదేశించారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తుఫాను నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) అలైన్‌మెంట్‌తో కూడిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పరిశీలనకు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, హెచ్ఎండీఏ, టీజీఎస్పీడీసీఎల్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### చర్లపల్లి అర్బన్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాబలం):**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ చర్లపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను కచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య శాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాల వివరాలను పోర్టళ్లలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.



వ్యాక్సిన్ల నిల్వ కోసం వినియోగిస్తున్న ఐఎల్ఆర్ రిఫ్రిజిరేటర్‌ను పరిశీలించిన ఆయన, వ్యాక్సిన్లకు అవసరమైన ఉష్ణోగ్రతను నిరంతరం నిర్వహించాలని, వాటి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని సూచించారు.

వర్షాకాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని, జ్వరాల సర్వేలను ముమ్మరం చేసి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని డా. ఆనంద్ తెలిపారు. జ్వర కేసులు గుర్తించిన వెంటనే ఫాలోఅప్ చేసి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన మందులు, వైద్య సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ పిలుపునిచ్చారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, జూలై 27:** వేములవాడలోని భీమన్న ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని భీమన్న స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.



దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. క్యూలైన్ల ద్వారా భక్తులను క్రమపద్ధతిలో దర్శనానికి అనుమతించారు. దర్శనం అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీ ఉన్నప్పటికీ దర్శనం ప్రశాంతంగా కొనసాగిందని ఆలయ అధికారులు తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం..

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు...




**నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి సమీక్ష సమావేశాన్ని మండల కన్వీనర్ పప్పుల సిద్ధరామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు హాజరయ్యారు. మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ 95% వరకు పూర్తయిందని ఆగస్టు మూడు లోపు ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన పది పన్నెండు ఏళ్ల బిజెపి పరిపాలనలో భారతదేశం ఎంత సుభిక్షంగా ఉందో దేశ ప్రజలే గమనిస్తున్నారని. బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్ర పన్నారని ఆరోపించారు. నీట్ పరీక్ష విషయంలో బిజెపి ప్రభుత్వం పై బురదజల్లే విధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్,కమ్యూనిస్టు, కాక్రోచ్, పార్టీలు ఏకమై విద్యార్థులను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు.

60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్ని పేపర్ లీకులు కాలేవని ఆయన ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో 27 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడితే కెసిఆర్ ప్రభుత్వం హరీష్ రావు,కేటీఆర్ పద్మ, దేవేందర్ రెడ్డి,లు ఏం చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుల్లారా ఖబర్దార్ బిజెపి పార్టీని అంటే ఊరుకునేది లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ముందుకొచ్చి విద్యార్థుల భవిష్యత్తులను ఆలోచించి దేశంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉందని నేపథ్యంలో స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేయడం జరిగిందని. దానికి భారతీయ జనతా పార్టీ అంతా కట్టుబడి ఉన్నామని తెలిపారు. భారతదేశాన్ని అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడమే నరేంద్ర మోడీ ఆశయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్, నందిగామ సర్పంచ్ ఆకులస్వప్న రమేష్,రాంపూర్ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,రాంపూర్ వార్డు మెంబర్ రుద్రారం సతీష్ గౌడ్,బీజేవైఎం నిజాంపేట్ మండల ఇన్చార్జ్ బోయిని ప్రణయ్ కుమార్,మేకల రమేష్, అంజయ్య, రోషన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



**జహీరాబాద్, జూలై 27 ప్రజాబలం ప్రతినిధి:** ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జహీరాబాద్ తహసీల్దార్ దశరథ్, మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మహ్మద్ యూనుస్, వైస్ చైర్పర్సన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల పట్టణ అధ్యక్షులతో ఎస్సీఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి



ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ మాట్లాడుతూ, వార్డు కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ఎస్సీఐఆర్ నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తవుతుందన్నారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హుడికి అవకాశం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఈపీఎఫ్‌పై అవగాహన సదస్సు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 27:** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది కార్యాలయ సిబ్బందికి ఈపీఎఫ్ (జ్యూఫ్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్‌లో ఉద్యోగి నుంచి 12 శాతం, యాజమాన్యం (మున్సిపాలిటీ) నుంచి 12 శాతం చొప్పున జమ అవుతుందని వివరించారు. ఈపీఎఫ్ సభ్యుడు మరణించినట్లయితే నామినీకి సుమారు ?2.5 లక్షల నుంచి ?7 లక్షల వరకు బీమా ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని, అర్హత మేరకు భార్యకు పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం (స్టైపెండ్) వంటి ప్రయోజనాలు కూడా అందుతాయని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ నామినేషన్ పూర్తి చేసి, భార్య, పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజేటి రమేష్ (సెక్షన్ సూపరింటెండెంట్), జి. అనిల్ (సీనియర్ అసిస్టెంట్), జి. రాజిరెడ్డి (మున్సిపల్ మేనేజర్), ఐ రమేష్ (శానిటరీ ఇన్స్పెక్టర్), మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 99 వినతులు స్వీకరణ...

### ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదు, వినతిని అత్యంత బాధ్యతతో పరిశీలించి, నిర్దిష్ట రిమార్కులతో సకాలంలో, సమగ్రంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా జిల్లాకు వచ్చిన ఫిర్యాదులతో పాటు జిల్లా ప్రజావాణిలో అందిన



వినతులను కూడా సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన నివేదికలు, నిర్దిష్ట రిమార్కులతో పరిష్కరించాలని సూచించారు,పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు,నేటి ప్రజావాణిలో మొత్తం 99 వినతులు అందాయి,వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 14,నారాయణఖేడ్ డివిజన్‌కు 5, జహీరాబాద్ డివిజన్‌కు 39,కలెక్టరేట్‌కు 41 వినతులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు,అందిన వినతులు ప్రధానంగా రెవెన్యూ, ఉద్యానవన, వ్యవసాయం, పెన్షన్లు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమం, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్, నీటిపారుదల, పోలీసు, రిజిస్ట్రేషన్,కార్మిక,విద్య, ఆర్టీసీ,పౌరసరఫరాలు,మహిళా మరియు శిశు సంక్షేమం,దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, పురపాలక సంస్థలకు సంబంధించినవి,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంగారెడ్డి ఆర్డీఓ,కలెక్టరేట్ రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవుని జాతీయ జంతువుగా ప్రకటించాలి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/గోరక్ష అభియాన్ ఆధ్వర్యములో ఈ రోజు సంగారెడ్డి లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది,స్వామీజీల ఆదేశాల అనుసారం హనుమాన్ మందిరం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు,ర్యాలీలో గోమాతను తీసుకొని కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది జిల్లా లోని సంతకాలు సేకరించిన 2 లక్ష ల కలెక్ట్రు కు పీడీఎఫ్ రూపములో ఇవ్వటం జరిగింది అంతరం అక్కడ వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి అభియాన్ నాయకులు సుభాష్ చందర్,షెరీన్ సింగ్,సోహన్ లాల్ దహిమ కాన్సిలర్ జగన్,దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశం




మొత్తం ఒకే రోజున కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇస్తున్నారు దేశంలో గోసంతతిని కాపాడాలి గోమాత లేకుంటే దేశమ లేదు,1 గోవుని జాతీయ జెంతుగా ప్రకటించాలి 2 రాష్ట్రంలో. దేశంలో ప్రత్యేకమైన మంత్రిశాఖ ఉనదాలి

3 గోశాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి 4 గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులకు సహరాయించాలి అన్నారు,తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం ఉన్న అమలు చేయటం లో నిలక్ష్యం చేస్తుంది అన్నారు ద్వారకా రవి ప్రకాష్ జి.రాఠోడ్

బద్రి మహారాజ్ ,పరమేష్ సునీల్ సాయి సంతోష్ గో భక్త కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ వార్షికోత్సవం -- ఘనంగా పూజలు, అన్నదానం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 27** జమ్మికుంట కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ రోడ్డులోని పాల కేంద్రం వద్ద కొలువై ఉన్న దారి మైసమ్మ అమ్మవారి తొలి వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజారుల సమక్షంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు యాంసాని శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధ్యక్షుడు మాచర్ల వినయ్ కుమార్, మహమ్మద్ రఫీక్, సమ్మయ్య, కొమురయ్య, మిరియాల కార్ రాజు, అక్బర్, రాజేష్, లచ్చన్న తదితర అసోసియేషన్ సభ్యులు, కారు డ్రైవర్లు, ఓనర్లు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి.

# వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి...



**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట రైతువేదికలో రైతులకు ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల సంభవించబోయే వర్షభావ పరిస్థితుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా రైతులు వరి పంటకు బదులు తక్కువ నీటి తడులతో పండే పంటలు అయిన కందులు, పెసలు ,ఆముదం ,నువ్వులు మరియు ఆయిల్ ఫామ్ పంటల ను సాగు చేసుకోవడం ద్వారా రాబోయే వర్షాభావ పరిస్థితులను అధిగమించి పంటలను పండించుకొనే అవకాశం ఉంటుందని వివరించడం జరిగింది. భారత వాతావరణ శాఖ సూచనల మేరకు రాబోయే ఆగస్టు మరియు సెప్టెంబర్ మాసాల్లో వర్షపాతం చాలా తక్కువ గా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది.అలాగే రైతులకు కావలసిన స్వల్పకాలిక పంటల విత్తనాలను అందుబాటులో ఉంచడం కూడా జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యుడు బండారి ఎల్లం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడువెంకటేష్ గౌడ్, ఏఈఓ లు శ్రీలత,కావ్య, రమ్య పాల్గొన్నారు.




## జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

## -జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

**న్యూఢిల్లీ, జూలై 27:ప్రజబలం ప్రతినిధి** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన “ఛలో పార్లమెంట్” పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.







ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మహబూబ్ అలీ, వెంకటయోగి రఘురామ్ సినియ జెర్నలిస్ట్ సంఘీభవం తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

## మృతురాలు కుటుంబానికి BRS పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు

## రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళ కార్యకర్త మ్యాతారి నవనీత అనారోగ్యం తో ఆకస్మికంగా మరణించడం జరిగింది ఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలుఆర్థిక సహాయం పంపడం తో లిపట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మాజీ ఎంపీటీసీ రవి మైనారిటీ అధ్యక్షులు షఫీ నాయకులు వికాస్ సునీల్ బాలేష్ నవీన్ లక్ష్మణ్ జీవన్ నాగేష్ తదితరులు మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఐడెంటిటీ

# కార్డులు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

# ఎక్కటి సంజీవరెడ్డి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జులై 27:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ (ఒఖఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటైన కే.కే. కమిటీ తెలంగాణ అమరజ్యోతి వేదికగా ఈ నెల 8 నుంచి 22 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు, వివిధ జిల్లాల ఉద్యమకారులతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ నెల 20న జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తరపున కే.కే. కమిటీ ముందు పలు కీలక డిమాండ్లను ఉంచినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అధికారికంగా గుర్తించి ఉద్యమకారుల ఐడెంటిటీ కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు కల్పించిన గుర్తింపు, సంక్షేమాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అమలు చేయాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన వారు, జైలు శిక్షలు అనుభవించిన వారు, ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం కల్పించేలా ముఖ్యమంత్రి వెంటనే కే.కే. కమిటీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లపై వినతిపత్రం సమర్పించనున్నట్లు ఎక్కటి సంజీవరెడ్డి వెల్లడించారు.

ఈ సమావేశంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఆరే రమేష్ రెడ్డి, రచ్చ గణేష్, పతకాల ఓదెలు, కొంగరి రవీందర్, ఏభూషి ఓదెలు, బిట్ల రమేష్, మంకాలి రమ, రావుల రాజబాబు, ఎజ్జ తిరుపతి, కంకణాల సమ్మిరెడ్డి, ఏగీత కొమురయ్య, పోచాల వెంకన్న, బొలవెన ఎర్రయ్య, బండారి సమ్మయ్య, కునమల్లా రాజేందర్, సీమంతుల మల్లేశం, కామిశెట్టి పాపయ్య, గుడికందుల రాజయ్య, యామ శ్రీనివాస్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## టీసీ ఇవ్వాలంటూ పాఠశాల ముందు తండ్రి ఆందోళన



**జహీరాబాద్, జూలై 27 ప్రజాబలం ప్రతినిధి:** టీసీ ఇవ్వడం లేదంటూ ఓ విద్యార్థిని తండ్రి పెట్రోల్ బాటిల్‌తో పాఠశాల గేటు ముందు ఆత్మహత్యాయత్నానికి దిగుతానని హెచ్చరిస్తూ ఆందోళనకు దిగిన ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థిని మోక్షిత గత విద్యాసంవత్సరంలో ఇండస్ యూనివర్సల్ స్కూల్‌లో ఆరో తరగతి చదివింది. ఈ విద్యాసంవత్సరంలో ఆ పాఠశాలలో కొనసాగబోమని ముందుగానే డిక్లరేషన్ ఇచ్చినప్పటికీ, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా పాఠశాల యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తోందని విద్యార్థిని తండ్రి గోవర్ధన్ ఆరోపించారు.టీసీ కోసం పలుమార్లు పాఠశాలను సంప్రదించినా, “ఏడు వర్కింగ్ డేస్ పూర్తయిన తర్వాతే ఇస్తాం” అంటూ ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పెట్రోల్ బాటిల్‌తో పాఠశాల ప్రధాన ద్వారం వద్ద దాదాపు రెండు గంటలపాటు నిరసన చేపట్టి, టీసీ ఇవ్వకపోతే తనపై తాను పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. విషయం ఉద్రిక్తంగా మారడంతో పాఠశాల యాజమాన్యం బయటకు వచ్చి గోవర్ధన్‌తో చర్చలు జరిపింది. టీసీ అందజేస్తామని హామీ ఇవ్వడంతో ఆయన ఆందోళన విరమించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థినికి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ అందజేసింది.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ టి. నర్సింహా

# రాజుకు ఘన వీడ్కోలు



**కూకట్పల్లి (ప్రజాబలం ) జులై 27:** బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లిన సీఐ టి. నర్సింహా రాజుకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నర్సింహా రాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, సరిత రెడ్డి, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది హాజరై నర్సింహా రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలం సమర్థవంతంగా సేవలందించిన ఆయన విధి నిర్వహణను కొనియాడారు.

ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ఒక పోలీస్ అధికారి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గౌరవప్రదంగా వీడ్కోలు పలకడం మంచి సంప్రదాయమని అన్నారు. గచ్చిబౌలి ట్రాఫిక్ విభాగంలోనూ అదే అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన కాలంలో ఉన్నతాధికారులు, సహోద్యోగులు అందించిన సహకారం తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

# యదేచ్ఛంగా చెట్లను నరుకుతున్న కలప వ్యాపారులు

## ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోని సంబంధిత ఫారెస్ట్ అధికారులు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని పెద్ద రెడ్డి పేట గ్రామ శివారులో, కలప వ్యాపారులు అధికారుల అండదండలతో, చెట్లను నరికి తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తున్నారు, పెద్దారెడ్డిపేటలో ఆదివారం కలప వ్యాపారులు చెట్లను నరుకుతుండగా అది చూసిన గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం తెలియజేస్తే, ఆ విషయం మాకు ఏమీ తెలియదని మాట దాటి వేస్తున్నారని, ప్రజలు ఆగ్రహావేశాలతో ఉన్నారు, ఒకపక్క ప్రభుత్వం పచ్చదనమే స్వచ్ఛధనం అంటూ స్వచ్ఛభారత్ పేరిట రోడ్ల పక్కన గ్రామ గ్రామాన చెట్లను నాటుతుంటే, వాటిని పరిరక్షించాల్సిన అధికారులు మాత్రం కలప వ్యాపారులతో కుమ్ముక్కై వారిచ్చే మామూళ్లకు అలవాటు పడి, మొద్దు నిద్రలో ఉన్నారు, కలప వ్యాపారులు





మాత్రం ఏదేచ్ఛంగా చెట్లను నరుకుతూ వారి వ్యాపారం మాత్రం యధాచంగా కొనసాగిస్తున్నారు, మీరు చెట్లను నరుకుతుండగా చూసినా కొందరు గ్రామస్తులు ఫోటోలు తీసి అధికారులకు సమాచారం అందించిన, ఆ విషయం మాకు ఏమీ తెలియదు అంటూ సంబంధిత అధికారులు సమాధానం దాట వేస్తున్నారని, గ్రామ ప్రజలు మండిపడుతున్నారు, అంతేకాకుండా గ్రామంలోని కొందరు వ్యక్తులు, వీరు చెట్లను నరుకుతుండగా, తీసిన ఫోటోలను సంబంధిత అధికారులకు వాట్సఅప్ చేస్తే, వీటిపై స్పందించకపోగా పైగా ఈ వాట్సాప్ నుంచి వచ్చిన నంబర్లను కలప వ్యాపారులకు చేరవేసి, వీరిపై దౌర్జన్యాలకు దిగుతున్నారని గ్రామస్తులు తమ అగ్రం వ్యక్తం చేస్తున్నారు... ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పర్యావరణాన్ని చెట్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తమపై ఎంతో ఉంది కాబట్టి, ఇప్పటికైనా కలప వ్యాపారులను కట్టడి చేసి, వారిపై కేసులు నమోదు చేసి, చెట్లను కాపాడవలసిందిగా సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు....

# కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్ ) పార్టీ జెండా ఆవిష్కరణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన ( టి ఆర్ ఎస్ ) పార్టీ జెండా ఆవిష్కరణ తెలంగాణ రక్షణ సేన ( టిఆర్ఎస్ ) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్, మండలం తోగర్‌పల్లి,మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క, పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పుల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి, తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్ మండలం తోగర్‌పల్లి మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పుల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 162 దరఖాస్తుల రాక

## అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై--27(ప్రజాబలం ప్రతినిధి)**ప్రజావాణికి 162 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 162 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందించి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

ఆర్డీఓ కార్యాలయాల్లో..

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత శాఖ అధికారికి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నకు 99.40 కోట్ల నిధులు.. భీమన్నకు ప్రత్యేక పూజలు



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూలై 27:** రాజన్న ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.99.40 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూము మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అట్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి మరింత వేగవంతమై భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కౌన్సిలర్లు తోట రాజు, అన్నారం శ్రీనివాస్, కొండా శేఖర్, కొక్కుల బాలకృష్ణ, ఇప్పపుల అజయ్, సిరిగిరి శ్రీకాంత్, వస్తాదు కృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, నాయకులు నాగుల విష్ణు, మైలారం రాము, కొత్త అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# 1934వ రోజు సేవా కార్యక్రమం.. అన్నదానంతో పాటు పండ్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, జూలై 27**:మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం సోమవారం 1934వ రోజుకు చేరుకుంది. రాజన్న భీమేశ్వర ఆలయ సమీపంలోని టీటీడీ ధర్మశాల వద్ద పేదలు, అన్నార్తులకు అన్నదానంతో పాటు పండ్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. నేటి అన్నదాతలుగా హైదరాబాద్‌కు చెందిన రవికుమార్--నాగ శిరీష దంపతులు, నాగుల మౌనిక--సాయి నారాయణ దంపతులు, మిర్యాల మనోహర్ కుటుంబ సభ్యులు, జగిత్యాలకు చెందిన నల్ల వసంత--సతీష్ దంపతులు సహకరించారు. శాశ్వత దాతలు కూడా కార్యక్రమానికి మద్దతు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ, ప్రత్యేక సందర్భాల్లో పేదలకు అన్నదానం చేయాలనుకునే దాతలు 92469 39388 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449